# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




FIRST CLASS




[redacted]

**Address Correction Requested**

**MAY 1994**

# SJB TUBES LIMITED



## ATTENTION ALL T-NRIS !

***A special invitation for Telegu NRIs to own preferred stock in the No.2 company in A.P.***

Before you consider investing in this company, read these **TEN COMMANDMENTS!!!**

1. SJB has built a manufacturing mill in our ***"Bhagyanagaram"*** (Hyderabad), soon to produce precision ERW steel pipes for global industrial and agriculture use.
2. Technical collaboration with a world leading company **Mannesmann Demag of Germany.**
3. State-of-the-art technology, **A First in India**, to break all existing companies' records (Tata and Birla's) in quality, dimensions, and effciency.
4. Matches International Standards like API and DIN.
5. The demand-supply gap is 7.56 !!!
6. SJB has the best of talents for production and mangement.
7. 100% capital appreciation in ***only 3 years and still liquid!***
8. Your investment is **fully Repatriable.**
9. SJB Tubes Limited *Gurantees* your investment fully.
10. This investment helps to provide a *happy retirement* build up at home.

This offer requires a minimum of Rs.25,000 investment capital.

CATCH IT BEFORE IT GOES PUBLIC IN JUNE OF '94!

*You can contact me to discuss details and the company profile:*


**MANAGING DIRECTOR OF SJB TUBES LIMITED**

**DR. SRI SAILAM VARDHA**

**1-(800)-818-SJBS**

**FAX (908) 866-4405**

**THE HUNTVIEW PLACE P.O. BOX 8451 RED BANK, NJ 07701, USA**

## జోలెసంచి

జోలెసంచిలాంటి బ్రతుకు జీవించకు తమ్ముడూ,
బోలెనెత్తినెట్టించుకు గతుకుల్లో పడకు బ్రదర్!
**జోలెసంచి**

కతికేసిన మెతుకులాంటి కార్పణ్యం కోరకురా; నాయనా!
చితికేసిన చివికిగుండె చింతపాల్గాకురా!
దమ్ముంటే దౌడుతీసి అందరికీ ముందు నడు; అదీ వరస!
లేదంటే ఉన్నదాంతో సరిపెట్టుక వెనుకపడు!
**జోలెసంచి**

సరుకుల బరువుతో సంచి సాగి చిరుగుతుందే కానీ; అవును!
మోసిన ఫలితమ్మంతా మూపులకే దక్కుగదరా!
జోలెసంచిలా ప్రక్కల వేలాడిన లాభమేమి?
జోలెసంచిలా బ్రతికిన ప్రాప్యమయ్యే ప్రాపణేమి? కదా, మరీ!
**జోలెసంఛి**

కాల్బలాలలోనుండి కరిసేనలనెదిరించకు!
కరిసేనల వర్గం చేరి కాల్బలాలననచబోకు! విన్నావురా!
పిల్లిలాగ బ్రతుకుతూ పులిలా గాండ్రించకు!
పులిలా బ్రతికేటప్పుడు పిల్లులవేటాడబోకు! అదీ న్యాయం!
**జోలెసంచి**

అడగందే అమ్మైనా అన్నం మనకు పెట్టదురా,
అణగిమణగిపడీయుండుట అదీ మంచిచేయదురా! గురూ!
మెల్లెక్కే యత్నం పట్టువిడుపు మానకురా,
గట్టిగ నీ ఉనికి తెలిసి గట్టుచేరు తెలివు కనరా! ఒరే!
**జోలెసంచి**

మెలకువతో పనినెరిగి ముందుకు పోవాలిరా, బాబూ!
తేకువతో బ్రతుకునావ తరలిక సాగాలిరా!
జోలెసంజిలాంటి బ్రతుకు జీవించకు తమ్ముడూ, బుజ్జీ!
బోలెనెత్తినెట్టించుకు గతుకుల్లోపడకు బ్రదర్!

– ప్రసాద్ వి. తూములూరి
*Columbus, OH*


# Jewels India Jewels Inc.
# Kohinoor Diamonds AT SAM & RAJ

*The Trendsetters in diamond & gold jewellery*

**NUMBER ONE IN GOLD BUSINESS**



**24 KT. BANGLES**
CHAINS AND KARA BARS & COINS
**22 KT. JEWELRY**
CORAL~JADE PEARLS ETC

**GOLD LINES**
**(718) 507-1222**
**(718) 507-1523**
**MAIL ORDERS ACCEPTED**
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
*We Trust And Respect Your Word, Why Go Somewhere Else?*
*Do Not Settle For Less—Buy The Best*

*37-08 74th Street, Jackson Heights, N.Y. 11372*







# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

****************************
సంపుటి:11 మే 1994 సంచిక:5
****************************

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*
Dr. Krishnamurthy Guda
(609) 371-9143

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


– బజనామనోహ...

అట్టమీదిబొమ్మ:

'వసంతుడదె ద్వారాన

## మామాట

ఈ నెల తెలుగుజ్యోతి కొన్ని అనివార్యకారణాలవల్ల ఆలస్యంగా వస్తున్నది. అందుకని ఫస్ట్‌క్లాస్ లో పంపిస్తున్నాము. ఇక మీదట త్వరగా పంపించడానికి ప్రయత్నిస్తాము.

మే 22 ఆదివారం సిక్స్టీ మినిట్స్ కార్యక్రమములో ఇంగ్లండులో జరుగుతున్న రేషియల్ ప్రాబ్లమ్స్ గురించిన వార్తలు వింటూంటే వళ్ళు గగుర్పాటు చెందింది. ఒక వర్గం వారు అక్కడ వేరే రంగులలో కనిపించేవాళ్ళందరినీ వాళ్ళ వాళ్ళ దేశాలకు పంపించేయాలన్న ఉద్యమం లేవతీస్తున్నారు. రంగును బట్టి దేశీయతను నిర్ణయించేస్తుంటే ఇక ప్రపంచమేలేదు. అదే విధంగా యూరపుదేశాలలోకూడా ఈ ఉద్యమం తలెత్తుతున్నది. ఈ దేశంలో కూడా వలసవస్తున్నవాళ్ళ సంఖ్యను తగ్గించేయాలనీ, వున్నవాళ్ళకు కూడా వసతులు రద్దుచేయాలన్న వాదోపవాదాలు జరుగుతున్న విషయం మనకు విదితమే. మన పిల్లల హయాము వచ్చేసరికి పరిస్థితులు ఏవిధంగా ఉంటాయో!! మనం ఎంత తెల్లఅమెరికన్లలాగా ఉందామనుకున్నా మన రంగు పట్టించేస్తుంది. ఢిల్లీలో ఎన్నేళ్ళున్నా మనమంతా మద్రాసీలమే. అలాంటప్పుడు కులాలని ఈ దేశంలో తహతహలాడడం, వాటికోసమని ప్రాకులాడడం ఎంత ఎబ్బెట్టుగా ఉందో! ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోకుండా ఉంటే ఈ వ్యవహారాలు వేరేవిధంగా ఉంటాయి. కులమేదయినా ఇక్కడ భుక్తికి ఏ ఢోకా ఉండదు. తెల్లఅమెరికన్లు ఉద్యోగం యిస్తున్నప్పుడు మనల్నందరినీ ఇండియన్లంటారే తప్ప వేరే మాటుండదు. అదే భారతీయఅమెరికన్లు ఉంటే కుటుంబపేర్లు చూసి మనవాడా కాడా అని చూసి ఉద్యోగాలివ్వడం కొన్ని చోట్ల కనిపిస్తూంటుంది. ఈ విధంగా జరుగుతుందేమోనని ఎప్పటికైనా ఇండియా వెళ్ళవలసి వస్తుందేమోనని అక్కడి రాజకీయ నాయకులతోనూ, యితరులతోనూ సంబంధం పెట్టుకోవడంతోనే వస్తుంది ఈ కులాభిమానాల తంటా. కానీ, అక్కడివారు మన డబ్బుకోసం చూస్తున్నారేతప్ప మన మీది అభిమానంతో కాదు. అయినా 65 ఏళ్ళు వచ్చినతరువాత వెనక్కు వెళ్ళుదామనుకుంటే ఆ వయస్సులో మనకు కావలసినదెంత? మన తరువాతివారు అనుభవించేందుకు తప్ప. కాబట్టి అక్కడి రాజకీయాలను దూరం చేసుకుంటే కులాసాగా ఉండవచ్చును. మరి మీరేమంటారు? జవాబులు రాస్తారుగా.

జూన్ 18న విజయవాడలో మొట్టమొదటిసారిగా మనం నిర్వహిస్తున్న కథలపోటీలలో గెలుపొందినవారికి ప్రత్యక్షంగా బహుమతిప్రదానకార్యక్రమానికి పెద్దయెత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. మీరు ఆ సమయంలో అక్కడున్నప్పుడు తప్పక పాల్గొనడానికి ప్రయత్నించండి. ఆగష్టు సంచిక ప్రత్యేక సంచికగా వెలువరించాలనివుంది మన సంఘానికి పది సంవత్సరాలు నిండిన సందర్భంగా. మీ సలహాలు, రచనలు విరివిగా కావాలి. పంపించండి.

ఇట్లు,....

మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట .................... 4
2. జోలెసంచి....పాట...ప్రసాద్ తూములూరి .................... 3
3. From the President .................... 5
4. రెక్కలు తెగిన పక్షి..బహుమతి కథ..రజనీ .................... 7–9
5. చలిలో గిలి....గేయం.....బేతనపల్లి బోస్ .................... 8
6. 20 qns. of the month....KVR .................... 11
7. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ .................... 13
8. కుక్కతోక....కథ...పూడిపెద్ది శేషుశర్మ .................... 14,15
9. Step in the Right Direction .................... 17–20
10. పిల్లవాయువు....గేయం...పి.వి.జి. .................... 15
11. కూచిపూడి అమెరికా వచ్చింది..సమీక్ష .................... 21
12. ఉగాది...గేయం...దూపాటి శేషుకుమారాచార్యులు .................... 23
13. విరివాన సేవింతువే....గేయం....దూసి ధర్మారావు .................... 23
14. సమన్వయం.....కథ....విజయశ్రీ .................... 24,25
15. మెఱపులు– .....స్కెచ్....వేమూరి వేంకట రామనాధము .................... 27
16. మౌని..బహుమతికథ..కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు .................... 28,29
17. విహంగం....గేయం....శొంఠి శారదాపూర్ణ .................... 29
18. Matrimonials .................... 31
19. హింస.....గేయం..డి. రామకృష్ణయ్య .................... 31
20. సీత – విధిరాత....గేయం...శ్రీనివాస్ .................... 31
21. Application Form .................... 32
22. పూజిస్తే తప్పేముంది?....గేయం...సుదర్శన్ రాజ్ .................... 33
23. వసంతలక్ష్మి..గేయం...నాగలక్ష్మి కొంకపాక .................... 33
24. Mother....Poem....T.S. Lakshmi Mohan .................... 34
25. Answers to 20 Questions .................... 35



Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businessmen in your area and ask for donations. Your help will very much be appreciated.



**EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.**

**FROM THE PRESIDENT....** **May 1994**

**Dear Members/Guests:**

The Bhava ugadi program on April 16 at New Brunswick High School was a success. As I said in an earlier issue of Telugu Jyothi, we tried some changes in this function. We reduced the admission charge for dinner and program and the dinner was catered by a restaurant. We have received many positive comments from a number of you regarding these changes. We were happy to see a number of members and guests making advance reservations - as much as 20% of attendance. I was also happy to see many newcomers, many of whom became life members. However, I was disappointed in not seeing some of our regular members - I hope that this may have been due to the fact that there were a number of other functions in the metropolitan area on that day.

We did encounter difficulty with the audio system during the drama portion of the program. I regret this inconvenience and the trustees are looking to correct this problem for future programs. On behalf of all the trustees, I would like to apologize to all the artists and performers who participated. We are all aware of the tremendous time and effort that goes into rehearsals and the performance. I realize the frustration both for the artists and audience when the audio system does not work properly. All of us are volunteers who are devoting time from our busy schedules to serve the organization, and we try our best to satisfy everyone. Occasionally, when problems do occur, we try to correct them after gathering all the facts. I would like to assure you all that we will do everything possible within our means to overcome these problems.

I would like to take this opportunity to thank all the volunteers, trustees and their spouses who helped us to make the function a success. We welcome your comments and suggestions for improving future programs.

We are planning a few programs for the summer, and a major function to celebrate the 10th anniversary of the Telugu Fine Arts Society on August 28. Preliminary plans are underway and will be published in Telugu Jyothi when they are finalized. Please help us with this function when one of the trustees requests your aid.

I am also happy to report that all trustee positions have been filled, and these individuals are enthusiastic in suggesting new programs and events for the coming months. Also, if you know any one who is not a member of TFAS, please call one of our trustees and we will send the membership application and latest issue of Telugu Jyothi.

**Satyam Srikonda**
**President-TFAS**

## తెలుగు కళా సమితి – రాజాలక్ష్మి కథలపోటీ విజేతల బహుమతి ప్రధానోత్సవము

జూన్ 18, 1994 నాడు విజయవాడలో ఆంధ్రజ్యోతి – తెలుగు కళా సమితి – రాజాలక్ష్మి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతియేడాది నిర్వహించు మినీ కథలపోటీలో 1994 లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడానికి బహిరంగసభ ఏర్పాటుచేయనున్నాము. ఆ సమయంలో మీరు ఇండియాలో ఉన్న యెడల ఈ కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదము గావించవలసినదిగా కోరుతున్నాము. ప్రప్రథమంగా నిర్వహించబడుతున్న ఈ సభలలో మీరందరూ పాల్గొనగలరని ఆహ్వానిస్తున్నాము. వివరములకు: శ్రీ కే.వి. రావు (718) 886-4647, శ్రీకొండ సత్యం (201) 423-4444 గార్లను కానీ యితర ట్రస్టీలను గానీ పిలవండి. ఇండియాలో శ్రీ రమణయ్య రాజా (0891) 66264, 552674, శ్రీ తోటకూర రఘు (0866) 474532-35, 473694 లను పిలవండి.

## ఉత్తరాలు

డా. రఘునాథ్‌గారూ,

'తెలుగుజ్యోతి' చాలా బావుంది. సంపాదకవర్గంవారి ప్రయత్నాలు ప్రచురణలు ప్రశంసనీయం. ఏదైనా పెద్దలు ఆచరిస్తే పిల్లలకందినట్లే. మనం అర్థంచేసుకుని జీర్ణించుకుని అమలుపెడితే ఆ సంస్కారబలమే చిరంజీవులకి వాడి–వేడి–నాడి.!!

మీరు ప్రచురిస్తున్న అంశాలు చాలా సముచితంగా ఉన్నాయి. ఇక్కడా, మనదేశంలోనూ కూడా మీరు సాగిస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం!

మీరు తెలుగు జ్యోతిలో ప్రచురించేవన్నీ మనతరంవారికి ఆలోచనని పెంచేవిగా – మన చిరంజీవులతరానికి తమ జాతిమత సంస్కృతీ సంప్రదాయ ఆచారవ్యవహారాలమీద గౌరవాన్ని, విశ్వాసాన్ని, నైతికమైన విలువలనీ, ఆ పైన ప్రేమని పెంచేవిగా ఉండాలని, మనదంటూ మనం వలసవస్తూ వెంటతెచ్చుకున్న భారతీయమైన సిద్ధాంతం వేళ్ళు నాటుకుని, మహావృక్షమై మనకి నీడని, గౌరవప్రదమైన ఉనికికి కావలసిన వసతిని ఇవ్వాలని, మీకు కార్యక్రమ సాఫల్యాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఈ పత్రిక ఎప్పటికీ కొనసాగాలనే ఉద్దేశంతో కొంత ద్రవ్యాన్ని కూడా పంపుతున్నాను.

శారదాపూర్ణ శొంఠి
*Flossmoor, IL*

## శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం

అమలాపురంతాలూకాలో పేరూరు గ్రామం వేదపాఠశాలలను, వేదపండితులను తయారుచేస్తున్నది. ఆ గ్రామంలో 12వ శతాబ్ది నుండి శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం పూజలకే గాక, కళ్యాణాలకు, దసరా నవరాత్ర్యుత్సవాలకు కూడా ఉపయోగపడుతున్నది. ఆ దేవాలయ పుష్కరిణి, రాజగోపురం మొదలైన వాటిని పునరుద్ధీకరించవలసి ఉన్నది. అదీగాక సాంఘిక కార్యక్రమాలకు కూడా వసతులు సమకూర్చవలసిన అవసరం కూడా ఉన్నది. ఈ పురాతన దేవాలయం పూర్తిగా శిథిలం కాకముందే బాగుచేయాలనే తలంపుతో దేవాలయంవారు మీ సహాయం కోరుతున్నారు. మీ సలహాలను, మీ విరాళాలను, శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం, పేరూరు – 533 218, అమలాపురం తాలుకా, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు పంపించండి. వివరాలకు: ఉషాబాల గంటి, (516) 869-8206 గారిని సంప్రదించండి.

TFAS congratulates **Ramdev Konijeti, 13**, for having won the Wabash Valley Regional Spelling Bee Championship on March 12,1 994 from among 60 schools. Ramdev is a student at Honey Creek Middle School, Terre Haute, IN 47802. He will be going to National Competition to be held at Washington D.C. from 29th May to June 4, 1994.

# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# రెక్కలు తెగిన పక్షి

రజని

తెలుగు కళాసమితి న్యూజెర్సీ-రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో ప్రథమ బహుమతి రూ. 3,000/-లు బహుమతి గెలుచుకున్న కథ

ఆ రోజు పొద్దుటి నుంచీ వద్దన్నా కళ్ళలో నీళ్ళూరుతున్నాయి సావిత్రికి. ఎప్పుడూ యాంత్రికంగా ఇంటిపనులు చేసుకుపోయే సావిత్రి తనతీరుకి తనే ఆశ్చర్యపోయింది. ఆ కళ్ళలో ఇంకా నీళ్ళున్నాయంటే వింతే మరి! ఇన్నాళ్ళూ మనసుని పాతాళానికి తొక్కిపట్టి జీవితం నెట్టుకుంటూ వచ్చింది. కానీ.... కన్నపేగు విషయానికి వచ్చేసరికి సర్దుకోలేక పోతోంది.

రాత్రి భోజనాల సమయంలో రామారావు* వాళ్ళకి వెంటనే ఉత్తరం రాసి



పడేస్తున్నాను. వచ్చేవారంలో తాంబూలాలు పుచ్చేసుకుంటే సగం పనులు అయినట్టే!" అన్నాడు స్వగతంలాగా.

వడ్డిస్తున్న భార్య, పదహారేళ్ళ కూతురు రాజీ ఇద్దరూ ఆమాటలు విన్నారు. వాళ్ళ అభిప్రాయమేమీ అక్కరలేదు రామారావుకి. కానీ.. మొదటి సారిగా భర్త నిర్ణయంపై నోరువిప్పింది సావిత్రి.

"అప్పుడే దీని పెళ్ళికి ఏమంత తొందర వచ్చిందండీ ! పదోక్లాసన్నా పూర్తి చెయ్యనివ్వండి" ఆమె మాటలోని అభ్యర్థనని రామారావు పట్టించుకోలేదు. అలా పట్టించుకోవడం అతని నైజం కాదు కూడాను.

"తొందర కనుకనే! ఆడపిల్ల బాధ్యత ఎంత త్వరగా వదల్చుకుంటే అంతమంచిది" నిష్కర్షగా చెప్పాడు. అతని మాటల వాడికి ముఖంలో కళ ఇంకిపోగా ఒకింత ఆశగా ఆందోళనగా కూతురివైపు తిరిగింది.

"నువ్వేమంటావే రాజీ! మీనాన్నగారు ఈ వేసవికాలంలో నీపెళ్ళి చేసెయ్యాలంటున్నారు. అలాఅయితే నీ చదువు ఆగిపోతుంది...." ఇంకా ఏదో అనబోయింది.

"అంతా నాన్నగారి ఇష్టమమ్మా! నాకేం తెలియదు" అనేసి తనగదిలోకి హడావిడిగా వెళ్ళిపోయింది రాజి. కొత్త ఆడియె కేసెట్లు ఆరోజే పంపించింది వాళ్ళ ఫ్రెండు. ఆ పాటలు ఎప్పుడు విందామా అన్న మూడ్‌లో వుంది కానీ తనగురించి తల్లి పడుతున్న ఆందోళన ఆ పిల్లమనసుకి ఎక్కినట్టు లేదు. నిరాశతో కూరుకుపోతూ సావిత్రి టేబిల్‌పైన ఉన్న గిన్నెలు తిరిగి వంటింట్లో పెట్టేపనిలో పడింది. తీరికగా కిళ్ళీనములుతూ హాల్లో టీవీ ముందు కూర్చున్నాడు రామారావు. గదిలో రాజి పాటలమత్తులో మునిగి ఏవోలోకాలలో విహరిస్తోంది. నిజంగానే రాజికి పెళ్ళంటే ఒక నిశ్చితమైన అభిప్రాయం ఏదీలేదు. ఆవయసుకి ఆపిల్ల తల్లిదండ్రితో కలసి నాలుగైదు పెళ్ళిళ్ళకి వెళ్ళింది. పెళ్ళంటే పూలూ బుక్కాలూ పట్టుచీరలు, చుట్టుపక్కాల పలకరింపులు విందులు తప్ప లోతుగా ఎప్పుడూ ఆమె ఆలోచించలేదు.

అప్ప

వద్దూ చూసే సి...లు ఆపిల్ల మనసులో భర్తంటే ఏ... మధురభావాలు ఏర్పరచాయి. అందుకే తండ్రి హఠాత్తుగా పెళ్ళి నిర్ణయించినా ఆమె ఏమీ బెంబేలు పడిపోవడంలేదు. పైగా కించత్తు కూడా విచారం లేదు!

ఆటపాటలతో స్నేహితుల సరదాలతో పూలనావలా సాగుతోంది ఆమె జీవితం. లోకమంతా పచ్చని చలువపందిరి వేసినట్టు చల్లగా హాయిగా వుంది. బ్రతుకంటే ఇదేనన్నమాట. నేను చాలా అదృష్టవంతురాలిని, దేనికీ లోటులేని కుటుంబంలో పుట్టాను. ఏదికావాలన్నా నాన్నగారు వెంటనే తెచ్చిపెడతారు. అమ్మ దగ్గరుండి కొసరికొసరి తినిపిస్తుంది. రేపు పెళ్ళయిన తర్వాత భర్త పువ్వులలో పెట్టి చూసుకోడూ....అదేదో సినిమాలోలా...తీయని తలపులతో రాజీ బుగ్గలు ఎరుపెక్కాయి. పెళ్ళి విషయం తండ్రికే పూర్తిగా వదిలివేసి ఆరాత్రి నిశ్చింతగా నిద్రపోయింది. నిజమే భర్త అన్న పదానికి రాజికి అర్థం అంతవరకే తెలుసు. కూతుర్ని చూసి సావిత్రి నిట్టూర్చింది. ఆ వయసులో తను మాత్రం! ఇలాగే వుంది. తండ్రి చూసిన సంబంధం మారుమాట్లాడకుండా ఒప్పుకుంది. పుట్టింట్లో అరగారాల మధ్య అన్నావదినల అనురాగబంధాలలో ఓలలాడి ఏడుమల్లెలెత్తు రాజకుమారిలా పెరిగింది. తెల్లవారి ఓ గంట ఎప్పుడన్నా ఆలస్యంగా నిద్రలేస్తే "నువ్వు లేచి ఇక్కడ ఏంరాచకార్యాలు చక్కపెట్టాలి! పడుకోవమ్మా మరదలా!" వదిన సరాగాలతో తిరిగి మంచంమీదకి తోసేది. కాపరానికి వచ్చిన మర్నాడు, ఆరోజులు గుర్తుతెచ్చుకుని నవ్వుతూ మంచం దిగబోయింది.

కర్ణకఠోరంగా వంటింట్లోంచి అత్తగారి గొంతు వినిపించింది. "బారెడు పొద్దెక్కినా ఇంకానిద్రేనా! ఇదెక్కడి చోద్యమమ్మా! ఆడపిల్లల్ని ఇలాగేనా పెంచేది. ఆ పుట్టింటారి తీరు ఈమెగారిని చూస్తేనే తెలిసిపోతోంది!" అత్తగారి సాధింపులు ముల్లులా గుచ్చుతుంటే చిన్నబోయిన ముఖంతో లేచి పక్కబట్టలు ఎత్తింది. "కూరలు నేను తరుక్కుంటాకాని పాచిగుమ్మం అలానే వుంది. శుభ్రంగా నీళ్ళు చల్లి ఊడ్చు. నువ్వు అంట్లు తోమేదెప్పుడు? నేను వండివార్చి వాడి ఆఫీసుటైముకల్లా అమర్చకపోతే అగ్గిమీద గుగ్గిలం అయిపోతాడు!" ఈటెల్లాంటి మాటలతో హెచ్చరించింది. ఆరోజల్లా ఏపని చేస్తున్నా ఏదోవంక పెడుతూనే వుంది అత్తగారు. కళ్ళలో నీళ్ళు కుక్కుకుంటూ అలవాటు లేక కందిపోయి మంటపెడుతున్న అరచేతుల్ని ఊదుకుంటూ ఆవిడ చెప్పిన పనులన్నీ చేసింది. కొడుక్కి పెళ్ళి అయేంతవరకు అంట్లకూ పాచికీ మనిషి ఉండేది అత్తగారికి. కోడలు వచ్చాక పనిమనిషెందుకు దండగ అని పనికిరావద్దని చెప్పేసిందట. అసలు ఇప్పుడు ఇంట్లో అదనంగా ఇంకో మనిషి తిండిభారం పడిందంటేనే గుండె గుభేలుమంటోంది ఆవిడకి. అసలే కొత్త కోడలు. కొడుకు సినిమాలు షికార్లు ఎక్కడ మప్పుతాడో అని ఓకంట కనిపెట్టేవుంది. ఇంటెడు చాకిరీ కోడలిపై వేసేసేది. మధ్యాహ్నం ఏ రెండుగంటలకో ఇన్ని పచ్చడిమెతుకులు చారునీళ్ళతో అన్నం పెట్టేది. అప్పటికే సగం ఆకలి చచ్చిపోయిన సావిత్రి ఏదో తిన్నాననిపించి లేచేది.

సాయంత్రం కొడుకు వచ్చేవేళకి తీరికగా వరండామెట్లపై కూర్చుని కోడలిమీద చాడీలు చెప్పేది అత్తగారు.



తెలుగు కళాసమితి న్యూజెర్సీ - రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారి
కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్

తెలుగు కళాసమితి న్యూజెర్సీ - రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారి
కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




## చలిలో గిలి

— బేతనపల్లి బోస్, *Fairlawn,*

ఒణుకుతుంది నా ఒళ్ళు, చలికి
కావాలి తోటు ఒక కలికి
వుందా నా మాటల్లో వెకిలి?
ఇవ్వాలి నాకు నీ కౌగిలి!

ఆడదే మగవాడికి ఆస్తి
ఆస్తిలేకపోతే సుఖం నాస్తి
తెలుసుకోరా ఈ సూక్తి
అందులోనే, వుందిరా రక్తి

ఉండాలోయ్,కాస్త చొరవ
వుంటుందా ప్రేమకు చొరవ
కళ్ళలోనే వుంది 'కరెంటు'
పంపించెయ్, 'వారెంటు'

ఆటుభర్తకి వేళకి అన్నీ అమర్చి, ఇటు అత్తగారితో వెగ్గుకువచ్చేసరికి సావిత్రికి ఒంట్లో ఓపిక అంతా హరించుకుపోయేది. రామారావుకి బాత్‌రూములో నీళ్ళ దగ్గర్నుంచీ అన్నీ అమర్చాలి. అతను స్నానం చేసివస్తే తువ్వాలు అందించాలి. అద్దం, దువ్వెన, బట్టలు భోజనం దగ్గర మంచినీళ్ళతో సహా అన్నీ యధావిధిగా వుంచకపోతే రామారావుకి కోపం వచ్చేస్తుంది. భార్యను దారుణమైన భాషలో తిట్టడానికీ, కొట్టడానికీ అతనేమీ సంకోచించడు.

సావిత్రి వేళకి అన్నీ అతనికి అమర్చిపెట్టడం ఎప్పుడో అలవాటు చేసేనుకుంది. మరో పదేళ్ళు గడిచేసరికి ఇద్దరు పిల్లల తల్లయి పాతికేళ్ళకే అరవయ్యేళ్ళ అనుభవాలు తెచ్చుకుంది.





కాస్త చదువుకుని వుంటే బాగుండేదేమో! రామారావు లాంటి కక్కుర్తి మనుషులు ఎలానూ ఉద్యోగం చెయ్యనిస్తారు. ఇలా ప్రతిపైసకీ అతనిపై ఆధారపడటం తప్పేది అని విచారిస్తూ వుంటుంది అప్పుడప్పుడు. తల్లికి తనచేత నానాచాకిరి చేయించిన రామారావు సావిత్రి తల్లి ఓసారి వైద్యంకోసమని వచ్చి నాలుగురోజులుంటే ముఖం మాడ్చుకున్నాడు.

"ఇల్లు మరీ సత్రంలా అయిందేమిటి. అల్లుడింట్లో ఇన్ని రోజులు వుండటానికి మీ అమ్మకి సిగ్గెయ్యడం లేదూ" అనేశాడు. పక్కగదిలో సావిత్రి తల్లి వింటూనే వుంది. మరో అరగంటకి పెట్టెసర్దుకుంది కూడా. సావిత్రికి చాలా అవమానమనిపించింది, నాలుగు రోజుల్లు అతడు తనతల్లిని భరించలేకపోయాడు. అతనితల్లితో తాను ఇన్నేళ్లుగా ఎలా సర్దుకుపోతూ వస్తోంది. "ఆడపిల్ల ఇంటికి రావడం నాదేపొరపాటమ్మా!" తల్లి ఎంతగానో బాధపడి వెళ్ళిపోయింది. తల్లిని ఇంట్లో ఉంచుకుని వైద్యం చేయించి పంపించలేని తన అసహాయతకి సావిత్రి ఆరోజు గుండెలు పగిలేలా ఏడ్చింది. ఎన్నేళ్ళు ఎంతచాకిరి చేసినా ఇది పరాయి ఇల్లేనా, ఈ ఇంట్లో ఒకపనిమనిషిగా నేనా తనకి స్థానం? రామారావు నెలమొత్తానికీ చాలా జాగ్రత్తగా కాలక్షేపం చేస్తాడు. ఎప్పుడైనా చేతిలో డబ్బులు ఆడితే హోటల్‌కో, సినిమాకో వెళ్ళి ఖర్చు పెడతాడు. భార్య చేతికి ఓపావలా ఇచ్చినా కూడా వంద ప్రశ్నలు వేస్తాడు. అతని తత్వం గ్రహించిన సావిత్రి ఎంతకష్టంలోనైనా అతనిని డబ్బులడగకూడదని ఏనాడో నిర్ణయించుకుంది. ఇల్లు శుభ్రంగా అందంగా అతనికి నచ్చేలా అలంకరించడం ఓ మంచి బానిసలా అతను చెప్పిన పనులు తలవంచుకుని చేసుకుపోవడం తప్ప స్వంత వ్యక్తిత్వాన్ని సావిత్రి ఏనాడో మరచిపోయింది. కాలక్రమంలో అత్తగారు గతించింది. పిల్లలు హైస్కూలు చదువుల కొచ్చారు. వంటిల్లు, పెరటిగుమ్మం తప్ప ప్రపంచంతో సంబంధాలు ఎప్పుడో తెగిపోయాయి సావిత్రికి. తోడబుట్టిన వాళ్ళు కూడా ఎవరు ఎక్కడ ఉన్నారో ఏం చేస్తున్నారో తెలిసే అవకాశం లేదు. భార్యతరపు వాళ్ళకి దూరంగా వుండాలన్నది రామారావు సిద్ధాంతం. అయితే తన తరపు బంధువుల ఇళ్ళలో ఏశుభకార్యాలు ఏతంతులు జరిగినా భార్యను వెంటపెట్టుకుని వెడతాడు. అత్తగారి వైపున అతను తెగతెంపులు చేసేసుకున్నట్టే. ఓ బానిసను అక్కణ్నుంచి డబ్బుతీసుకుని మరీ తెచ్చుకున్నాడు.

పసువుతాడు పేరుతో పలుగుతాడు కట్టాడు. ఇక అత్తారితో అవసరం తీరిపోయినట్టే. సావిత్రికి రోజులు యాంత్రికంగా నడిచిపోతున్నాయి. రక్షణ అనే మూడక్షరాల పేరుతో పురుషుడు స్త్రీ బతుకును ఎంత హీనంగా మార్చాడు! జీవితంలో కేవలం రక్షణకోసం పెళ్ళిఅనే ఊబిలో చిక్కి స్త్రీ నరకయాతన అనుభవిస్తోంది. కనిపించని సంకెళ్లు కళ్ళుదాటని కన్నీళ్ళతో ఆమె లోకానికి గృహసామ్రాజ్యాన్ని ఏలే రాణిగా మాతృమూర్తిగా అందమైన పదాలలో కనబడుతుంది. కాని ఇల్లు అనే చెరసాలలో ఆమె ఖైదు అయిందనే నగ్నసత్యం ఎవరికి కావాలి. అనాదిగా స్త్రీ పురుషాహంకార ఇనుపపాదాల కింద నలిగిపోతూనే వుంది. పెళ్ళిపేరుతో ఉరితాడు ఎలానూ తప్పదు. అయితే చదువూ, ఉద్యోగమూ ఇవి వుంటే ఆడవాళ్ళ పరిస్థితి కొంచెం మెరుగు అన్న అభిప్రాయం ఉంది సావిత్రికి. రాజిని ఎలాగైనా పెద్దచదువులు చదివించాలని పదేళ్లుగా ఎన్నో కలలు కంది. కొడుకు రవి మున్ముమ్మూర్తులా తండ్రి పోలికే. తల్లి కేవలం ఇంట్లో పనిపాటలు చూసే మనిషిలా కనిపిస్తుందా పిల్లాడికి. తండ్రి కామధేనువులా, కావలసింది కొనిపెట్టే దాతలా మహాపురుషుడిలా అగుపిస్తాడు. ఈ విషయంలో పిల్లలిద్దరి అభిప్రాయం ఒకటే. అవును ఏదో వెలిసిపోయిన చీర కట్టుకుని వాళ్ళు వదిలిన ఎంగిలి కంచాలు తీసితోమడం, వీళ్ళు స్నానం చేసి బాత్‌రూమ్‌లో నిర్లక్ష్యంగా పారేసిన బట్టల్ని శుభ్రంగా ఉతకడం, వారానికి ఓసారి టాయ్‌లెట్ గదులు కడగటం వేళకి కాఫీటిఫిను భోజనాలు అమర్చుతూ రోజల్లా గడిపే తాను వీళ్ళ దృష్టిలో పనిమనిషిగా వంటమనిషిగా చాకలిగా ఉండక మరెలా వుంటుంది? ఇన్నాళ్ళు ఇలా నడిచింది. రాజీపెళ్ళి విషయంలో మాత్రం రామారావును ఎదిరించాలనే గట్టిగా స్థిరనిశ్చయంచేసుకుంది. ఆరాత్రి వంటింట్లో కూర్చుని తన భావాలన్నీ అత్తారింట్లో తనుగడిపిన దుర్భర జీవితాన్ని కాగితాలపై పెట్టింది. రాజి నిద్రలేచేసరికి ఎదురుగా కనిపించేలా వాటిని పెట్టి వెళ్ళి నిద్రపోయింది. ఇది చదివిన తర్వాత కూడా రాజి తేలికగా తీసిపారేస్తే ఏం చెయ్యాలి అని మర్నాడు ఉదయం తీవ్రంగా ఆలోచిస్తోంది. మరోప్రక్క అలవాటు ప్రకారం చేతులు చకచకా కాఫీని కలుపుతున్నాయి. ఏడుగంటలు దాటుతుండగా రాజి వంటింట్లోకి వచ్చింది. జేవురించి ఉన్న ఆమె ముఖాన్ని చూస్తూనే చాలావరకు అర్థం చేసుకుంది సావిత్రి. తల్లిని చుట్టేసి ఆమె గుండెల్లో తలదాచుకుంది రాజి.

"నాకేమీ తెలియడం లేదు. నువ్వు ఎలాచెబితే అలా చేస్తానమ్మా. నాక్కూడా ఇప్పుడు ఇంకా చదువుకుంటేనే బాగుంటుందని అనిపిస్తోంది." మెల్లిగా చెప్పింది.

సావిత్రి ఆనందంతో ఉప్పొంగిపోయింది.

"నేను చెప్పింది చక్కగా గ్రహించావు రాజీ. నువ్వు కూడా నాలా తొందరపడి రెక్కలు తెగిన పక్షివి కావద్దు" అని మనసులో దీవించింది. హైదరాబాద్‌లో తన స్నేహితురాలు నడుపుతున్న హోమ్‌కి రాజీని రైలెక్కించి పంపింది. రాజీని కంటి పాపలా కాపాడుతుంది తన ఫ్రెండు. రాజీ క్రమంగా కనుమరుగవుతుంటే ఆనందబాష్పాలతో చేయి ఊపింది సావిత్రి.

PLEASE PATRONIZE OUR ADVERTISERS



# HIS VOICE ENTHRALLED <u>US</u> FOR TWENTY FIVE YEARS

Now [illegible] Come Join And

## HONOR

Him At His

# 25 TH. YEAR CELEBRATION CONCERT

***"Siromani. Sri. S. P. BALASUBRAHMANYAM"***

---

**Where:** Colden Center Auditorium / Queens College
Kissena Boulevard Flushing NY.

**When:** 6:00 PM. Sunday July 10, 1994

**Tickets:** V. I. P. : $ 150. 00 *

Other : $ 100, 50 , 25 & 15

Children : $ 15 (Under 12 Years)

**Contact:** Ajeet: (516) - 579 6112 Suresh: (718) - 463 3920

Sunil: (718) - 539 3045

* V.I.P. ticket includes dinner with the Artists at Tandoor Restaurant

YOUTH FORUM K.V.RAO.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. This month's subject is MEASURES AND WEIGHTS
And here are the questions :

1. How did the word 'meter' come into existance ?
2. How did 'grain' come into existance ?
3. What is an 'are' in the measuring scale ?
4. How did 'mile' come into existance ?
5. What is the exact measurement of a 'hectacre' ?
6. How long is a 'chain' ?
7. How did 'acre' come into existance ?
8. Where is the oldest measuring rod in the world ?
9. How did 'yard' come into existance ?
10. Who introduced the 'inch' ?
11. How did 'foot' come into existance ?
12. The word 'grain' in weights stands for .....?
13. How about a 'pound' ? How did it originate ?
14. What is 'royal measure' and what is 'common measure' ?
15. Who described the power of 'G' (gravity) ?
16. What is the estimated weight of earth ?
17. How many pounds make a Short ton ?
18. How many kilos make a pound ?
19. At what temperature, water is heaviest ?
20. Most commonly used measures in the world are .....?

For answers see page 35

---

**Individual Asset Planning Corporation**
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

మీ భవిష్యత్తుకు పునాదికోసం
మీ పొదుపు పథక రూపకల్పనకోసం
మీ పెట్టుబడులపై పెంపుదలకోసం
మీ రాబడుల అభివృద్ధికోసం
ఉచిత సలహాలు

రామ్ కొల్లూరి, సి.ఎఫ్.పి

"మీ ఆర్థిక క్షేమమే మా ఆకాంక్ష"

**1-800 637-9955**

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.





Srinagar
Delhi
Jaipur
Agra
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum

**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# హైదరాబాదు లేఖ – మే 1994

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోబాటు రాజకీయ వాతావరణంకూడా వేడెక్కింది. ఉప ఎన్నికలు రావటమే అందుకు కారణం. రోజురోజుకూ కులాల ప్రాతిపదికపై సంస్థలు, పార్టీలు చీలిపోతున్నాయి. మహిళాకాంగ్రెసు అధ్యక్షపదవికి జమున రాజీనామా చేసింది. ఏ పార్టీలో చేరుతుందో ఇంకాతెలియదు. ఈ సంవత్సరం బాపు దర్శకత్వం వహించిన మిస్టర్ పెళ్ళాం చిత్రానికి ఉత్తమ రాష్ట్రప్రభుత్వ ఎవార్డు లభించింది. శ్రీమతి శోభారాజు అన్నమాచార్య భావనావాహిన పక్షాన అన్నమయ్య వర్ధంతి (మార్చి) జయంతి (మే) ఉత్సవాలు చాలా వైభవంగా జరిపారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజియ్యర్ స్వామిగారు ఈ ఉత్తరం మీరు చదివేనాటికి అమెరికా పర్యటనలో ఉండవచ్చు. సుప్రసిద్ధ హాస్యరచయిత ఎన్.వి. గోపాలశాస్త్రిగారు కాలధర్మం చెందారు. ఇటీవల తరచు రైలు, జీపు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతవారంలోనే వందమంది పోయారు. 'అగ్ని' అనే క్షిపణిని ఇండియా విజయవంతంగా ప్రయోగించింది. కాశ్మీరులో పాకిస్తాన్ టెర్రరిస్టు కార్యకలాపాలు దినదినప్రవర్ధమౌతున్నాయి. ఆర్. ఎస్.ఎస్. నూతన అధ్యక్షునిగా రజ్జుభయ్యా నియుక్తులయ్యారు. స్థానిక దూరదర్శన్ డైరెక్టర్ చావ్లా (లైంగిక) అవినీతి ఆరోపణలపై అరెస్టుచేయబడ్డారు. నేరాలు, దోపిడీలు నగరంలో అధికమవుతున్నాయి. కాన్షీరామ్ అనే ఒకనాయకుడు బి. ఎస్.పి. అనే రాజకీయపార్టీని స్థాపించి బ్రాహ్మణుల నిర్మూలనకై బహిరంగంగా కృషిచేస్తున్నాడు. మహాత్మాగాంధీ హరిజనద్రోహి అని బహిరంగంగా పత్రికాప్రకటనలు ఇచ్చినా ఎవరూ మాట్లాడడంలేదు. దేశపరిస్థితి ఇలా తయారయ్యింది. రోజురోజుకూ ద్రవ్యోల్బణం పెరుగుతున్నది. నవంబరులో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరురాష్ట్రాల ఎన్నికలు రాబోతున్నాయి. దానితో రాజకీయవాతావరణం చాలా విచిత్రంగా మారుతున్నది. తెలుగుదేశం మళ్ళీ అధికారంలోకి వస్తుందని పరిశీలకులు జోస్యం చెబుతున్నారు. పాల్కురికి సోమనాథుని జన్మస్థలం పాలకుర్తి (వరంగల్ జిల్లా)లో తెలుగువిశ్వవిద్యాలయం వారు పాల్కురికి అష్టమ శతజయంతి ఉత్సవాలు జరిపి ఘనంగాకవి వైభవాన్ని చాటారు. పాల్కురికి సోమనాథకళాపీఠంవారి ఉత్తమసాహితీవేత్త అవార్డును ఆ సందర్భంగా నాకు ప్రదానం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో పిల్లలు పరీక్షలలో కాపీలు కొట్టడం ఒప్పేనని ప్రభుత్వం అంగీకరించింది. హైదరాబాదులో కరెంటుకోత, నీటికోత, సన్మానసంస్థల మోత ఎక్కువైంది. తెలుగు చలనచిత్రాలస్థాయి ఈ సంవత్సరం మరీ దిగజారిపోయింది. అక్కినేనివారి కుమార్తె ఆత్మహత్య చేసుకున్నది. ఎన్.టి.ఆర్ గారి సతీమణి లక్ష్మీపార్వతి రాజకీయాలలో బాగా రాణిస్తున్నారు. వివరాలు మళ్ళీ వ్రాస్తాను. శ్రీ భావనామ సంవత్సర శుభాకాంక్షలతో....

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ – మే 18, 1994.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA, Phone: 614668.


# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases

- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine

- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

# కుక్క తోక

పూడిపెద్ది శేషుశర్మ

టెలిఫోన్ మోతకి, ''జనరల్ హాస్పిటల్'' వాచ్ చేస్తున్నదల్లా విసుక్కుంటూ, వాల్యూమ్ తగ్గించి, ఫోన్ రిసీవర్ అందుకుంది శారద.

''శారదగారూ నేనూ, రమని, బాగున్నారా? బిజీగా ఉన్నారేవిటి, మళ్లా తర్వాత కాల్ చెయ్యనా'' అని వినిపించింది ఆవతలగొంతు.

చచ్చేం రానాయనా! ఈవిడ ఫోన్ చేసిందంటే ఒక గంట తప్పదిక భాగోతం, అని మనసులోనే తిట్టుకుంటూ, ''అబ్బే, మరేం ఫరవాలేదండీ, కవిత ఇంకా స్కూల్ నించి రాలేదు. కరుణ, కిరణ్ తన్నుకొని, మెల్లిగా ఒక గంటక్రితం సొమ్మసిల్లి నిద్ర పోయారు. కాస్సేపు తీరికయింది కదా అని, ఇప్పుడే టి.వి. ఆన్ చేశా'' అంది శారద విసుగుని బయటకి తెలియజేయనీయ కుండా.

''అవునుమరి, మీరు ఆల్ మై చిల్డ్రన్, జనరల్ హాస్పిటల్ మిస్ అవకుండా, రోజూ చూస్తారు కదా! ఆమాట మరచిపోయేను సుమండీ, ఉట్టినే ఎలా ఉన్నారా, కనుక్కుందామని. పోనీ మీరు చూడండి. నేనుంటా'' అంది రమ.

''ఆఁ పోన్లెద్దురూ, ఆ సోపాపేరాలు, ఉత్త చెత్త. ఎప్పుడూ ఒకటే గోల. దాని మొగుడితో వీడి పెళ్లాం, వాడి పెళ్లాంతో దీని మొగుడూ ఎఫైర్స్. అంతకన్నా ఉండి చచ్చేందేవీ లేదు. ఏదో కాలక్షేపంకోసం ఆ సెట్టింగ్స్ కాస్ట్యూమ్స్ చూద్దామని టి.వి. పెడతాను. ఊఁ ఏవిటి సంగతులు? మీ ఆయన, పిల్లలు అంతా బాగున్నారా?'' అంది శారద. ఇప్పుడు మాట్లాడకపోతే సాయంత్రం భోజనాలకి హడావిడి పడుతున్న సమయంలో ఏ పనీ తోచనియ్యకుండా బోరుకొడుతుందీవిడ, అనుకుంది శారద.

''అంతా బాగానే ఉన్నాం. ఏముందీ. క్రిష్టమస్ కదా. అందరికి గిఫ్టులుకొనడం, ఒక పెద్ద తలనొప్పి అనుకోండి. అది మన పండగకాదని ఊరుకోలేం. పిల్లలిద్దరికీ కొనాలి. మా ఆయనకి కొనాలి. మా ఆయన ఆఫీసులో వాళ్లకి కొనాలి. మీరు అదృష్టవంతులు. మీ ఆయనకి ఇవేమీ అక్కరలేదు'' అంది రమ.

''ఆఁ అక్కరలేదంటే సరిపోతుందా, చిన్నపిల్లలు సరదా పడతారుకదా, వాళ్లకు కొనక తప్పదు. పోతే , ఏడాదికి ముచ్చటగా మూడుసార్లు వచ్చేవి, పుట్టిన రోజు, యానివర్సరీ, క్రిష్టమస్ – వాటికైనా ఓ శుభ్రమైనది భార్యకి కొనకపోతే ఎందుకండి? పెళ్లి చేసుకుని. నేను గనక ఊరుకుంటే ఆనందంగా ఎగ్గొట్టేస్తారు మావారు. కాని అది మన హక్కు. మనం చేజేతులా ఎందుకు వదులుకోవాలండీ'' అంది ఉక్రోషంగా శారద.

''నిజమేనండీ. ఈ మొగుళ్లకంతా వెట్టి చాకిరీ చేసి, పిల్లల్ని పెంచి, పెద్దచేసి, నానా అగచాట్లు పడతాంకదా, ఆ మాత్రం అయినా ప్రతిఫలం లేకపోతే ఎలా చెప్పండీ! అయినా మీకేంలెండి. మీ ఆయన బంగారంలాంటివారు. మీరంటే వల్లమాలిన ప్రేమ. ఏది కావాలంటే అది కొనుక్కోగలిగిన స్వాతంత్ర్యం మీకుంది.'' అంది రమ ఎత్తి పొడుస్తూ.

''మీకేం తక్కువయిందండీ, మీ ఆయనకి లేదా మీరంటే ప్రేమ! మరీ అలా మాట్లాడతారేం.'' అంది శారద.

''అవునూ, మీరు సుకన్యగారితో మాట్లాడారా ఈ మధ్య'' అంది రమ మాట మారుస్తూ.

''లేదండీ, ఏం'' అంది శారద కుతూహలంగా.

''క్రిందటి వారం ఫిఫ్త్సప్లాజాకి షాపింగ్ వెళ్లా. అక్కడ నీమన్ మార్కస్‌లో కనిపించారు, సుకన్యగారూ, రమేష్‌గారూ; ఆయన ఆరువేలుపెట్టి మింక్ కోటు కొన్నారట ఆవిడకి. మహదానందపడిపోతూ, గొప్పగా చెప్పింది నాకు. క్రిష్టమస్ సెలవలకి వాళ్లిద్దరూ హవాయ్‌కి పోతున్నారట. హవాయ్ ట్రిప్, ఆవిడ ఆయనకి ఇచ్చే గిఫ్టట.'' గొప్ప వింతలా చెప్పింది రమ.

''సర్లెండి, వాళ్లుకొనకపోతే, ఇంకెవరు కొంటారు? ఆయన సర్జన్, ఆవిడ రేడియాలజిస్ట్. డబ్బంతా వాళ్లదే. కుబేరుడికి కూతురావిడ. ఆవిడ కాకపోతే మీరూ నేనూ కొంటామా? నేను మాత్రం సోపాపేరాలో మింక్ కోట్లు చూస్తూ గుటకలు మింగి సరిపెట్టుకోవలసిందే ఈ జన్మకి'' అంది, శారద నిట్టూరుస్తూ.

''ఆఁ మీకుమాత్రం ఏంతక్కువయిందండీ. మీ ఆయన డాక్టరేగా. మాలాంటి వాళ్లతో మిమ్మల్ని పోల్చుకుంటారే. మా ఆయన ఏదో కాలేజి బడిపంతులు. నాదా గట్టిగా చీదితే ఊడిపోయేలాంటి ఉద్యోగం'' అంది రమ.

''మీరు అలా మాట్లాడకండి రమా. మా ఆయన పని చేసేది హెల్తు డిపార్టుమెంట్‌లో. మాది ప్రైవేటు ప్రాక్టీసా ఏమన్నానా, లక్షలకి లక్షలు గడించడానికి. అంకుల్ శామ్ మింగగా మిగిలింది మావఁగార్కి, మాయింటికి, పిల్లల తిండికి చదువులకూ బొటాబొటిగా సరిపోతుంది. నన్ను వాళ్లతో పోలుస్తారేమిటి?'' అంది చిరాగ్గా శారద.

''పోన్లెండి అదంతా దేనికి గాని, మీరు న్యూఇయర్స్‌డే పార్టీకి సుధాకర్ గారింటికి వెళుతున్నారా? నేను మట్టుకు తప్పేది లేదుసుమండీ, సాధారణంగా న్యూఇయర్స్‌డే పార్టీకి వెళ్లడానికి మాఆయన ఇష్టపడరు. కాని, వాళ్ల యిల్లు లేక్ మీద దేవేంద్రభవనంలా మెరిసి పోతూందని విన్నాను. చూసే అవకాశం వదులుకుంటానా! మరి మీరో '' అడిగింది రమ.

''చిన్న పిల్లలతో ఏం వెడతాం అంటారు మా ఆయన. అయినా వాళ్లమ్మాయి స్వీట్ సిక్స్‌టీన్ బర్త్‌డే కూడా చేస్తున్నారట కదా! ఆ అమ్మాయికి లెక్సస్ కొన్నారని విన్నాను. నాకు వెళ్లాలనే ఉంది. నాకూ, అలాంటి పెద్ద పార్టీలు మిస్ అవడం ఇష్టం ఉండదు. మనకున్న చీరలూ, నగలూ పెట్టుకోవడానికి అవకాశం అలాంటప్పుడే కదా! ఏమో, మా ఆయన ఏమంటారో...'' అంటూన్నదల్లా వీధి చప్పుడు కావడంతో, ''రమా, మా కవిత స్కూల్‌నుంచి వచ్చినట్టుంది, నే ఉంటానే మరి. థాంక్స్ ఫర్ కాలింగ్'' అని ఫోన్ పెట్టేసింది శారద. ఈవిడొకటి ఇక్కడి కబుర్లు అక్కడా, అక్కడి కబుర్లు ఇక్కడా చేరవేస్తూంటుంది, అనుకుంటూ, తలుపుతీసి ఏడేళ్ల కవితని లోపలికి రానిచ్చింది శారద.

శారద డాక్టరుమూర్తి భార్య. ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా రిటైరయిన వెంకట్రావుగారి ముగ్గురు ఆడసంతానంలో ఆఖరుది. స్వతహాగా బాగా తెలివైనది. ఎం.బి.బి.ఎస్. లో సీటొస్తే హాస్టల్‌లో పెట్టి చదివించలేక, ఊళ్లో ఉమన్స్ కాలేజ్‌లో బి.ఎస్‌సి. చదివించారు వెంకట్రావుగారు. తండ్రి అసమర్థతను తలచుకొని, ''తన జీవితం ఇలా అయిందే, తనే గనక డాక్టరయితే ఈదేశంలో ఈపాటికి ఎలా వెలిగిపోతూ ఉండేదాన్నో'' అనుకుని అప్పుడప్పుడు విలపిస్తూ ఉంటుంది. చిన్నతనంలో ఆర్థిక సమస్యలవల్ల ఉన్న కోరికలన్నీ అణుచుకున్న శారద అమెరికా వచ్చైనా జీవితాన్ని తనివితీరా అనుభవించాని కలలు కంటూ ఉండేది. తండ్రికి స్తోమతులేకపోయినా మేనత్తకొడుకు డాక్టరవటం సంగీతంవచ్చిన తనంటే ఇష్టపడి పెళ్లిచేసుకోవడం మూలంగా కనీసం భర్తద్వారా అయినా అమెరికా రాగలిగింది శారద. ఉరుకులు పరుగులతో మేఘాల్లో తేలిపోతూ ''స్వర్గం అంటే అమెరికా'' అనే ఊహతో, అమెరికాలో అడుగెట్టిన శారదకు తన పరిస్థితి అవగాహన కావడానికి ఎన్నోరోజులు పట్టలేదు. డాక్టరుబావకి డిగ్రీ అయితే ఉందిగాని, జీవితంలో ఆర్థికంగా పైకి రావటానికి కావలసిన చొరవా, ఆసక్తీ లేవని తెలుసుకొని బాధ పడింది. తమతోనే వచ్చిన డాక్టర్లు బాగా డబ్బు సంపాదించే స్పెషల్టీలు తీసుకొని, ప్రైవేటు ప్రాక్టీసులో రెండుచేతులా డబ్బుసంపాదిస్తూంటే తనభర్తమాత్రం ఒక చిన్న జాబులో సెటిల్ అయిపోయి రాత్రి పగలు కర్ణాటక సంగీతం వింటూ తను వేరే స్వర్గంలో విహరిస్తున్నాడని తెలిసికొని, కసిగా అతన్ని తిట్టుకొనేది శారద. పోనీ తనైనా ఉద్యోగంచేసి కొంచం ఎక్కువడబ్బు సంపాదిద్దామా అనుకుంటూంటే, మొదట కవితా, నాలుగేళ్లతరవాత కవలలు – కరుణ, కిరణ్ టింగురంగా, అంటూ ప్రవేశించారు తన జీవితంలోనికి. ''ముగ్గురు పిల్లల్ని పెంచి పెద్ద చేయడం, వాళ్ల కాలేజీలో చదువుకి కావలిసే డబ్బు జాగ్రత్తగా దాచాలంటే, మీ ఈ కౌంటీ జాబ్ సరిపోదు, ఎలాగైనా ప్రాక్టీస్ మొదలు పెట్టండి మహాప్రభో'' అని గోల పెట్టి విసిగి పోయింది. ''ఈ జన్మ కింతే'' అనుక్కుని, కవితకు బట్టలు మార్చుకోమని చెప్పి, సాండ్‌విచ్ చేద్దామని కిచెన్‌లోకి దూరింది శారద.

సాయంత్రం ఐదు గంటలకల్లా ఇంటికొచ్చేశాడు మూర్తి. ''ఇదిగో శారదా, వస్తూ, వస్తూ మన ఇండియా స్టోర్‌లో ఆగి కొత్తగా రిలీజయిన ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి సి.డి. పట్టుకొచ్చా. అందులో కీర్తనలన్నీ నీకిష్టమైనవే'' అంటూ ఉత్సాహంగా లోపలికి అడుగు పెట్టాడు మూర్తి.

''నాబతుక్కి ఈ సంగీతం ఒక్కటే తక్కువైంది. ప్రపంచం అంతా ట్వంటీ ఫస్ట్ సెంచరీలోకి ఉరుకులు పరుగులతో పోతూంటే, మనమూ ఉన్నాం ఎక్కడున్నావు గొంగళీ అంటే వేసినచోటే ఉన్నానంటూ. మీచుట్టు పక్కల ఉన్న డాక్టర్లందరినీ చూడండి. ఐశ్వర్యంతో తులతూగుతున్నారు. పోనీ మీరేం తక్కువ చదివారా? మరీ చాదస్తం గాని ఎందుకూ. నాగోలే కాని....... చెవిటి వాడి చెవిలో శఖం ఊదినట్టు నానోరు నొప్పే మిగిలింది.'' అంటూ విసుగ్గా మేడమీదకి దారితీసింది శారద.

ఈరోజున ఏవంయిందబ్బా అంటూ కూనిరాగం తీసుకుంటూ మాష్టరు బెడ్ రూమ్‌లోకి బట్టలు మార్చుకోడానికి బయలుదేరాడు మూర్తి. అతని ఆలోచనలు పరిపరివిధాల పోయాయి. తనకి సంగీతం తప్ప వేరే ప్రపంచమే లేదు. ఏమిటీ ప్రపంచం? ఏమిటీ సంసారం? మనిషికీ మనిషికీ ఉన్న సంబంధాలు ఏమాత్రం? ఎప్పుడు ఎవరికి ఏ క్షణంలో ఏమవుతుందో ఎవ్వరికీ తెలీదు. అలాంటిది ఎందుకీ మానవులు అనుక్షణం ఇలా కొట్టు మిట్టాడుతూ ఉంటారు? అనిపిస్తుంది తనకు. తనేమో చిన్నతనంనుంచీ తన బాధ్యతలన్నీ బాగా తెలిసిన వాడు. తను పైసంబంధం చేసుకుంటే తనవాళ్లను ఆదుకోటానికి ఆ అమ్మాయి ఎక్కడ అడ్డుపెడుతుందో అని, స్వయానా మేనమామ కూతురిని చేసుకున్నాడు. కొద్దిగా దుడుకు స్వభావమైనా, స్వతహాగా మంచి మనసు శారదది. తన ఆలోచనలతో ఏకీభవిస్తుందని అతని మనసు అర్ధంచేసుకుంటుందని అనుకున్నాడు. ఇప్పుడైనా తన తల్లితండ్రుల సంరక్షణా భారాన్ని తను మోస్తున్నా ఎప్పుడూ ఏమీ అనదు శారద. కానీ, ఉన్నట్టుండి ఎందుకో తమ పరిస్థితి మీద విపరీతమైన కోపంతెచ్చుకుని, తనను ఒక అసమర్ధునిగా తూలనాడుతూ ఉంటుంది. పోనీ శారద చెప్పినట్టు చేద్దామా అనుకుంటే, ఎందుకో తన మనస్సు ఒప్పదు. ఇంకొకళ్లకోసం తను అమ్ముడు పోవడం ససేమిరా ఇష్టంలేదు.

''ఏవిటోయ్, ఇవ్వాళ మళ్లీ కారాలు, మిరియాలు నూరుతున్నావు. ఏమయిందేమిటి? మన పాలిట నారదమహాముని ఆ రమగారేదయినా చిర్రెత్తిం చారేమిటి?'' అన్నాడు భార్యతో ఏమాత్రం తన శాంతాన్ని కోల్పోకుండా! ''ఇంకోరు చెప్పాలేమిటండీ, మనం బతికే తీరుకీ, ఆ మిగతా డాక్టర్లు బతికే విధానానికి మీకు తేడా ఏమీ కనిపించటంలేదూ?'' అంది విసుగ్గా శారద.

''చూడు శారదా, మనకా లంకంత కొంప ఉంది. ముత్యాలలాంటి ముగ్గురు బిడ్డలు. రేపటిగురించి ఆలోచించాల్సిన చింతలేదు. అయ్యో పిల్లలకి ఎలా సదుపాయాలు కూర్చాలా అన్న ఆలోచన అసలే అక్కర్లేదు. అలాంటిది ఊరివాళ్లందరితోనూ నిన్నుపోల్చుకుని నువ్వు ఎందుకు బాధపడతావు హాయిగా ఉండు అనవసరమైన ఆలోచనలు ఏవి మనసులో పెట్టుకోకుండా'' అంటూ తాను కొన్న సి డి ని ఆన్ చేశాడు మూర్తి.

''మీతో వాదన పెట్టుకోడం నా తప్పు'' అంటూ ప్రెషర్ కుక్కర్‌లో బియ్యం, పప్పు పెట్టి పేపర్లో సేల్స్ సెక్షన్ చూస్తూ కూర్చుంది శారద. దగ్గరలో కవలలిద్దరూ క్రేయాన్సుతో పిచ్చి గీతలు గీస్తున్నారు. కవిత కిచెన్‌లో హోమ్‌వర్కు చేసుకుంటోంది. ఫోన్ రింగ్ అవడంతో, రిసీవర్ అందుకుంది శారద.

''శారదగారూ, నేనండీ నీరజని. మీరూ మళ్లానాకు సాయం చెయ్యాలండీ, మా సబితకి ఒక అరగంటనుండి ఫిట్స్ చాలా వస్తున్నాయి. ఎమర్జెన్సీ రూమ్‌కి తీసుకెళ్లాలి. ఏంబులెన్స్‌ని పిలిచాం. ఈరాత్రికి మాగీతని మీ దగ్గర ఉంచుకుంటారా! ఏ అర్ధరాత్రికైనా వచ్చి క్రిష్ణ మళ్లీ గీతను ఇంటికి తెచ్చేస్తారు. మీ సహాయం ఎప్పటికీ మర్చి పోమండీ! ప్రతీసారీ మిమ్మల్నే బాదర్ చేస్తూంటాం. ఏమీ అనుకోకండీ.'' ఎపాలజెటిక్‌గా అడిగింది నీరజ.

''అయ్యో పాపం, ఏమీ ఫరవాలేదండీ. మా ఆయనకి చెప్తాను. తనొచ్చి గీతను తీసుకొస్తారు. మా కవితా, గీత కలిసి పడుక్కొంటారు. కావలిస్తే రేపుదయం, మేమెవరో ఒకళ్లం స్కూల్‌కి దిగబెట్టేస్తాం'' అంది శారద.

''ఫరవాలేదండీ, ఈరాత్రికే క్రిష్ణ వచ్చి గీతని ఇంటికి తీసుకెడతారు. చాలా థాంక్స్ అండీ.'' అంటూ ఫోన్ పెట్టేసింది నీరజ.

క్రిష్ణ ఇంజనీర్. అతని భార్య నీరజ డాక్టర్. ఇద్దరు ఆడపిల్లలు. గీతకి ఎనిమిది సంవత్సరాలు. సబితకి ఐదు సంవత్సరాలు. పుట్టడమే బ్రెయిన్ డేమేజ్‌తో పుట్టడంతో ఆ అమ్మాయి బతుకంతా వీల్ చైర్‌లోనే. రెండుమూడు నెలలకోసారి, విపరీతంగా ఫిట్స్‌రావడం, హస్పిటల్‌కి పోవడం, వాళ్లకు పరిపాటయిపోయింది. ఆ పిల్లని చూసుకోవడానికి, తన చదువంతా వృధాచేసుకోని, ఇంట్లోనే ఉంటుంది నీరజ. ఎక్కడలేని ఓపిక ఆమెది.

''ఇదిగో మిమ్మల్నే. పాపం నీరజ ఫోన్ చేసిందండి. వాళ్ల సవితకి మళ్లి ఫిట్సట. ఏంబులెన్స్ వచ్చిందట. వాల్లు హాస్పటల్‌కి వెడుతున్నారు. గీతని కృష్ణగారు మనింట్లే దింపుతారని చెప్పింది ఆవిడ.'' అంది శారద భర్తతొ.

పాపం అదేం ఖర్మమో ఆవిడది. అంత చక్కటి మనిషి అంత చదువుకున్నదీ ఎంతగంభిరంగా ఉంటుంది. ఎంత నిదానం. ఎంత ఓర్పు ఆవిడది. ఏ జన్మలో ఏ పాపం చేసుకుందో మరి! తనే గనక ఆమె పరిస్థితిలో ఉంటే అలా నిండుకుండలా తొణక్కుండా ఉండగలదా! అయ్యో, అనవసరంగా ఆయన్ని ఆడిపోసుకుంటూ ఉంటాను. ఇప్పుడు తనకేం తక్కువయిందీ! ఆయన చెప్పినట్టు ముత్యాల్లాంటి బిడ్డలూ, ఏ లోటూ లేదు, ఆయనకా, ఏ వ్యసనాలూ లేవూ. ఏమిటో ఈ బుద్ధి చాపల్యం అనుకుంటూ పిల్లలకు భోజనాలు పెట్టడానికి వంటింట్లోకి వెళ్లింది శారద.

* * * * * * *

న్యూ ఇయర్స్ ఈవ్ పార్టీకి డాక్టరు సుధాకర్ గారింటికి వెళ్లి తిరిగొచ్చేసరికి తెల్లవారు ఝామున రెండుగంటలయింది. రాత్రి నిద్ర సరిగ్గా లేదేమో, చికాగ్గా ఉంది. దానికి తోడు, చిన్నదానికి వళ్లు వెచ్చగా ఉండి, జ్వరం వచ్చినట్టుంది. క్రిందటి రోజు హడావిడపోయి, ఇల్లు సద్దడానికి వీలు పడలేదు. ఇంటినిండా సామాన్లన్నీ ఎక్కడివక్కడ చిందర వందరగా ఉన్నాయి. చిన్నదానికి మందువేసి, పడుక్కోబెట్టి, ఇల్లు సద్దడం మొదలెట్టింది శారద. ఫోన్ రింగయింది.

''హలో'' అంది శారద.

''హాపీ న్యూఇయర్. నిన్న రాత్రి మేము వేగిరంగా ఇంటికి వెళ్లిపోవలసి వచ్చింది. న్యూఇయర్ విషెస్ చెప్పనేలేదు. ఇంతకీ వాళ్లిల్లు ఎలా ఉందంటారూ?'' రమ కంఠం ఫోన్‌లో ఖంగుమంది.

''రమా, మీరేమీ అనుక్కోకండి. నేను మళ్లా ఫోన్ చేస్తాను. మా కరుణకి జ్వరంగా ఉంది.'' అంటూ ఫోన్ పెట్టేసింది.

బాత్‌రూమ్ క్లీన్ చేస్తూంటే విసుగేసింది.

''వాళ్లందరికీ ఉన్నారు మెయిడ్స్. నిన్న పార్టీకి సాయంచేయడానికి నలుగురు మెయిడ్స్. మనకీ ఉంది ఈ అమ్మవారు. కార్యేషు మంత్రి, శయనేషు రంభా అంటారు గాని నేను మాత్రం కిచెన్‌లో కుక్‌ని, కారులో షోఫర్‌ని, బాత్‌రూమ్‌లో మెయిడ్‌ని. దేనికయినా పెట్టి పుట్టాలి. ప్రళయం వచ్చి ప్రపంచం మునిగి పోయినా, ఈయనగారికి ఏమి చీమ కుట్టినట్టు కూడా అనిపించదు. నానోరు పడిపోవడమేకాని ఎందుకూ అనుకుని. ఫలితం సున్న. నోరుమూసుకుని నాపని నేను చేసుకున్నంత ఉత్తమం మరొకటి లేదు'' అంటూ బాత్‌రూమ్‌లోని గార్బేజ్ వీధిలోని గార్బేజ్ కేన్‌లో పడెయ్యడానికి వెళ్లింది శారద.

పక్కింటి వాళ్లబ్బాయి ఆరేళ్ల జెఫ్ వాళ్ల కుక్క తోకను పట్టుకుని ఆకతాయిగా లాగుతున్నాడు. లాగుతున్నంతసేపూ తిన్నగా ఉన్న ఆ తోక వదలగానే వంకర తిరిగి పోతూంది. శారద ఆలోచనలూ అంతే! కుక్కతోక మాదిరే!

## పిల్లవాయువు

**పి.వి.జి.**

పిల్లవాయువొకటి మెల్లగ దరిజేరి
బుల్లిపొత్తపు పేజీల నటు నిటు తిరగేసి
తల్లి భూదేవి నలంకరించు వసంతము
పల్లవిగ పాడిన గీతమేదని ప్రశ్నించె.

పద్యములు కవితలు వర్ణనలకేగాని
వసంతముల అనుభూతు లివ్వలేని
నెమ్మదిగ నేపలికిన మాటలకు
జవాబివ్వని చిరుపవనము నుదుట
నల్లటి చిరు మేఘ మొకటి ప్రాకె
తను తెరిచిన పేజీ మారకుండ
నాకావ్యము నత్తి పట్టె తన గుండె.

(రాబర్ట్ ఫ్రాస్ట్‌కి అనుకరణ)




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# STEP IN THE RIGHT DIRECTION

Did you ever wonder what political correctness did for you? Well, in referencing The Official Politically Correct Dictionary and Handbook by Henry Beard and Christopher Cerf, we found several terms which apply directly to us as Indians or Indian-Americans. Here they are:

Asian-American - alternative to "oriental"

South Asian - Those specifically from India, Pakistan, Sri Lanka and Bangladesh; this is a separation from East Asia (China, Japan and Korea)

colorism - "...the prejudicial or preferential treatment of same race people based solely on skin color..."

culturally dispossessed - "a more accurate substitute for 'culturally deprived'..."

diversity- "Wide-ranging racial, ethnic, gender or cultural representation. Reactionary opponents of multiculturalism are fond of saying that 'diversity' is a synonym of 'quotas.'"

emergent- "An adjective denoting a representative of one or more underrepresented identity groups."

ethnocentrism - "...oppression of cultures other than the dominant one, in a belief that the dominant way of doing things is the superior way..."

Eurocentrism - "The view that Europe was the focal point of human history, and that, as a result, white-male-heterosexual-dominated 'Western' culture is somehow superior to all other ways of life..."

Ice-people- "The European American descendents of northern Ice Age peoples." The opposite is sun people, which connotes people of African, Asian, Latin American or Caribbean descent.

lacto-ovo vegetarianism - "A revisionist offshoot of the vegetarian movement, condemned by strict animal rights activists, which permits the ingestion of dairy products and eggs."

melanin impoverished - White

mutant albino genetic recessive global minority - White people. Attacks the myth that white skin is natural and dark skin is not.

person of color/skin melanated/ skin color genetically melanated world majority - Non-white person(s)

politics of difference - "The growing movement among groups outside the mainstream to use their collective identity as a vehicle for self-empowerment; to celebrate rather than apologize for their 'otherness.'"

## LOOKING FOR A FEW GOOD INDIANS

In college I became familiar with the feminist movement. It seemed obvious what it would do for me, since I was a woman and an intellectual who was not finding my full capabilities being supported based upon my sex. But the feminist movement has been highly criticized because of the women and men who compose it; they are mostly upper middle class white Americans. Strangely enough, I found the majority of feminists to fit this description. I worked side by side with people who fought for the same cause as I, yet, they were not of the same skin color.

So you are probably wondering why it matters. After all, the last thing that I should do is discriminate against other feminists. We are all in a battle together, no matter what our backgrounds are. I do not criticize the women and men who are already feminists, but the ones who are out there and have not found reason to come over to the cause. Namely, I as an Indian woman, see a need for sex equality and the abolition of gender stereotypes in our own Indian community. But where are all of you?

The first problem of course is that feminism has a reputation of being a movement of man-haters. I think I have clarified this already. Feminism has its extremes, but in the moderate and mainstream realm, it is movement in search of allowing all individuals to foster their abilities regardless of their sex.

Now that I have clarified the case, I ask again, why are there not more Indians out here. Perhaps, it is because India itself has no formalized feminist movement. There have been attempts for equality all throughout the vast Indian history, but the potential for success is greater than its showing.

What are the reasons for Indian feminism? I will name a few. The dowry system was banned, yet, it is still practiced as bartering system for brides. Speaking of marriage, the bride's family is still considered the inferior party in a wedding. Finally, in giving up the horrific practice of sati, widows are still treated as if less than human without their husbands. These may be more of the rural milieu, but the urban is not so libertarian. Countless texts by educated Indian women writers have documented mental torture pitted against wives, daughters and daughter-in-laws by society.

The bizarre thing about all of this is that at one time, Vedic India celebrated the female spirit and body. It worshipped shakti, the power of female goddesses. But anthropological theory can only speculate where the historical turnover occurred and why being female was a curse as opposed to a blessing.

But with expectation placed on women, men have some placed on them, as well. We all know about the assumed favorability of having a son, but masculinity has its own burden. Indian males are to excel in only certain fields and not others, and assume the role of a tough rock who does not cry. We can also find parallels of all of this in America.

So where does this bring us? I realize that it would be difficult to all of us to fly off to India and fight for our counterparts there. But don't we have

more reason now to become educated and listen more carefully to the rhetoric of feminism? I do not just look at the sexual realm. Feminists have fought side by side with those seeking equality and banning discrimination against those of differing race, color, ethnicity and sexual orientation. Can we all say that we have sought that for ourselves at one time?

I am not considering starting trouble with what appears to be an already stable system. But, I foresee carefully analyzing the opportunities one is being given and exactly on what basis one is being viewed and judged. You can be proactive without being loud and obnoxious. As Indians, we come from a heritage which has traditionally categorized and sometimes even oppressed humans by sex, skin color, language, religion, and occupation. With this, who is to say that such factionalism does not extend itself to us, the diaspora. Am I wrong by saying that we have not constructed our own version of both the good and bad India right in our own backyards?

So now what? My advice is to listen to people rather than assume that you are in the right. Or on the other hand, stand up for yourself or someone else who is forced to be something that they are not. Learn to question the commonplace. Activism is looking for a few good Indians.

-Rajita R. Bhavaraju, Parsippany, N.J.

## A POINT TO PONDER

As an Indian mother who has raised her children in the United States, I feel that I have done a sufficient job under not so easy circumstances. I am very proud of my children and their accomplishments. They are broad minded and diverse in their abilities.

But one thing continues to bother me. When I talk with other Indian mothers who I have met for the first time, the first question that they ask me regarding my children, is about their talents, those being do they sing Carnatic music, dance Bharatanatyam, or speak Telugu fluently. When I answer that my children do not do the above things except understand a bit of Telugu, I get a puzzled look from the other person. So I assume that if I stress that my children are well versed in Western classical music and do quite a bit of service work for their community, the look will change into an appreciative smile. But it does not change.

I guess I did not realize that Indian children are only worth something if they do Indian things, whether they do these things well or not. It appears that even though my children appreciate the Indian arts and history, and advocate their fellow Indians, they are not worth as much as their counterparts who actually perform at Telugu functions. Sorry, but I never thought that I raised my children in a shabby manner based on someone's perceived "cultural resume."

## CONCERN CORNER

Dear Corner Keeper, I am a college student who lives in a dorm with three other students. Once in a while, one of my relatives calls and my roommates need to take a message since I'm not in. After they give me the message, they have grand old time making fun of the Indian accent of the caller. They think it's really funny, but it hurts my feelings, even though I have an American accent. This is driving me crazy! -Gone Mad, Princeton, N.J.

Dear G.M., It seems that education is not the best cure for ignorance (or perhaps stupidity). You **must** let your roommates know how you feel! It's an uncomfortable thing to do, but think about the consequences if you do not. An accent is commonly used as an excuse for assuming a person is incompetent or inferior. You would be doing your roommates a favor by politely, but firmly explaining that you are unhappy with their behavior and why. It would be a terrible thing if they extended such ridicule to others besides your relatives.

If they do not get the picture, tell them that if they went abroad, people would have problems understanding their accents. How many American born Indians go to India and have the same problem of not being understood! This is not a matter to ruin an friendship over, but it really is a larger issue of stereotyping that is at work. Good luck! -C.K.

Dear Corner Keeper, My father is very proud if his heritage and loves to let the whole world know that he is passing this on to his children. I love to hear about Indian culture and the Telugu language, but my dad likes to speak to me in Telugu in public whether we're in Indian or non-Indian company. Unfortunately, he expects me to answer him back, which I am not capable of. He gets mad when I respond in English. I don't want to hurt his feelings but his ego is in the way. -Tongue-Tied, Flushing, N.Y.

Dear Tongue-Tied, If you have fairly open relationship with your dad, tell him that he is embarrassing himself in this matter! If not, let him know how important Telugu is to you, and that you would prefer formal learning from him before talking in front of others. Perhaps, this can be construed as a 'bonding' experience between you both.

As far as non-Telugu company is concerned, it is generally impolite to speak in another language when there are others in the room who do not understand that language. Good luck in learning Telugu! -C.K.

# కూచిపూడి అమెరికా వచ్చింది

## అట్లాంటాలో శశికళ ప్రదర్శించిన చండాలిక నృత్యరూపకం



ఈ ఏప్రిల్ ఇరవైనాలుగో తేది మధ్యాహ్నం అట్లాంటాలో అతి ఆధునికమైన ప్రదర్శనాలయం లో హాలు నిండిన ప్రేక్షకుల కబుర్ల సద్దుమణిగింది. దీపపుకాంతులు సన్నగిలి, ''వాణీ పరాక్ .... '' అంటూ కూచిపూడి ప్రదర్శనావతారిక ప్రారంభమయింది. రెండుగంటలపాటు ఆంధ్రుల ప్రత్యేక కళా సరస్వతి ప్రత్యక్షమై పరవశించింది. ఆంధ్రులకే కాదు భారతీయులందరికి అభిమాన కళగా రూపొందుతున్న ఈ నృత్యనాటికాసాంప్రదాయం ఇండియనమెరికన్లకి స్వంత సొత్తుగా పరిణమించింది. అమెరికాలో పుట్టిపెరిగి ఈ కళని నేర్చుకుని అక్కడి మేఘాల వర్షం, మనస్సులు మురిసిపోయేటట్లు హృదయాలు విచ్చుకునేటట్లు, ఇక్కడి వాతావరణంలో ఇక్కడ కురిపించారు శశికళ శిష్యులు. ఎంతో అభినందనీయులు. ఇలా ఇక్కడి వారితో కూచిపూడి రూపకాలని ప్రదర్శించటానికి మొదట దారి చూపించినది హ్యూష్టనులో ఉన్న శ్రీమతి రత్నకుమార్. కాని ఇంతభారీ ఎత్తున కూచిపూడి నాటకం తలపెట్టి దిగ్విజయంగా సాధించిన ప్రథమప్రయత్న గౌరవం శశికళ పెనుమర్తిదే అనాలి.

అవతారిక అనంతరం తెరతెరిచిన వెంటనే గగనమంతా విస్తరించిన రవీంద్రుని చిత్రం ముందు రంగస్థలం అలంకరించిన ఎనమండుగురు బాలికలు(అమూల్య, అనిత, గోరి, సీత, మోనిక్,శిరీష్మ,జయంతి, సుధ) తమ నృత్య భంగిమలతో మహాకవికి అంజలి సమర్పించారు. ముగ్ధులైన ప్రేక్షకులు సంశయించలేదు చప్పట్లు కొట్టడానికి.

రవీంద్రనాథటాగూరు రచించిన చండాలికకి తెలుగు మాటలు అలంకరణచేసిన కవి భుజంగరాయశర్మ. కూచిపూడి నృత్యభంగిమలు తొడిగి నృత్యరూపకంగా మలచిన నాట్యాచార్యుడు వెంపటి చిన్న సత్యం. కందుల మల్లికార్జునరావు సంగీతం కుదిర్చారు. పెమ్మరాజు సూర్యరావు మొదలయిన గాయకులు గాత్రం కలిపారు.

శశికళ అట్లాంటా వచ్చి మూడేళ్లయింది. వచ్చిన కొన్నినెలలకే ఆమెనాట్యసంస్కృతి సంపన్నతలు తెలిసిన వారు ఆమె దగ్గర నాట్యం నేర్చుకోవటానికి ప్రారంభించారు--చిన్నలు, పెద్దలూ కూడా. శశికళ అమెరికా ఆంధ్రులకి చిరపరచితురాలే. శ్రీనివాస కళ్యాణంలో పద్మావతి కదూ అన్నారు ఆవిడ అట్లాంటా రాగానే.

అసలు ఈమె అమెరికాలో రంగస్థలంపై మొదటిసారి 1982లో సత్యభామగా అడుగు పెట్టింది సత్యం గారు ప్రదర్శించిన శ్రీకృష్ణపారిజాతంలో. దేశదేశాలు సత్యంగారితో పాటు పర్యటించి ప్రదర్శనలిచ్చింది. సత్యంగారీమెని మొదటిసారి భారతదేశంలో రంగస్థలంపై ప్రవేశపెట్టినది చండాలికలో పూలబాలిక గానట.

ఈరోజు ఈమె ప్రకృతి అనే చండాలిక.

పొద్దున్నేలేచి ఇంటిపనులు పూర్తిచేసుకుని పూలనమ్మవచ్చిన పూలబాలికలను - సలీనా, ప్రీతి - చూసి మురిసి పోయింది.''దేవ దేవుని దివ్యపద సంసేవకై కావాలి పూవులు .....'' అని అడుగుతూంటే సంఘప్రతినిధులు (రేణుక, సుధ) ''వలదు వలదు పూవులమ్మ వలదిది .. చండాలిని'' అంటూ అడ్డు పెడతారు.

''పాలోయమ్మ పాలు...'' అంటూ పాలవాళ్లు దీప్తి, కరిష్మ. వసుంధరలు వచ్చారు. వాళ్లదగ్గరా పాలు కొనుక్కోనివ్వలేదు సంఘం.''పోపో అభిమానహీనా పో పో కడజాతిదానా'' అని కసరి కొట్టింది.

గాజుల వాళ్లు, ఇందిర,ప్రీతి, సలీనా లువచ్చారు ''గాజులోయ్ గాజులు గాజులోయ్, గలగల విరిసే మోజులు గాజులోయ్'' అంటూ. ''తగదు తగదు గాజులంట తగదది చండాలిని'' అంటూ సంఘం మళ్లీ అడ్డొచ్చింది.

తనపై సంఘం చూపే ఈ అవమానికి కారణం తెలియని చండాలిక బాధ పడుతుంది. నిరాశతో, చికాకుతో దేవుణ్ణే మందలించి కోపపడుతుంది. ''పాపిష్టి బ్రతుకు శాపమునేల తెచ్చితివ''ని తల్లి(మనో నాయుడు)ని ప్రశ్నిస్తుంది. దాహము, దాహము అంటూ వచ్చిన ఆనందుని(రవి మోని)కి నీళ్లు ఇవ్వడానికి సంశయిస్తుంది తను అంటరానిదనే భావంతో. కాని ఆనందుడు నచ్చ చెబుతాడు, '' మాననీయ మానవ సోదరీ, పావన వనితా సోదరీ, నీలో నాలో ఎల్లరిలో ప్రవహించు నొకే చైతన్యధార.'' అని. ప్రకృతి చేతి నీరు త్రాగి దాహం తీర్చుకు వెడతాడు.

చండాలికకి పునర్జన్మ ఎత్తినట్లవుతుంది. ఆత్మగౌరవ, అభిమానాలు ఇనుమడించి తన అస్పృశ్యతను మరచిపోతుంది. ''ఇదె విముక్తి, ఇదె విసృష్టి, ఇదె విభూతి..'' అని ఆనంద పరవశంతో నాట్యంచేస్తుంది.

తనని ''మానవియని మేలుకొలిపి'' న ఆనందునే తలుచుకుంటూ, కాంక్షిస్తూ ప్రేమలో పడుతుంది. తన తల్లి దగ్గరికి వచ్చిన రాజభటుల (కరిష్మ, వసుంధర) మాటల ద్వారా తన తల్లి మంత్రకత్తె అని గుర్తుతెచ్చుకుని, తల్లిని అడుగుతుంది తన మంత్రశక్తితో ఆనందుణ్ణి తీసుకు రమ్మని. మొదట సంకోచించినా కూతురుపై ప్రేమకొద్ది తనచేతికింద ఉన్న శక్తులు - భగిని(సలీనా), నాగినీ (ప్రీతి), రత్తాంగిని(రేణుక),రాగినీ(సుధ), యోగినీ(ఇందిర), విషభోగినీ (గోరి) – సహాయంతో ఆనందుణ్ణి తెప్పిస్తుంది. ఆనందుని మాయావులు లాగి ఈడ్చుకొస్తూంటే చూడలేని చండాలిక బతిమాలుకుంటుంది తల్లిని హింస మానమని. కాని హింస జరిగిపోతుంది. నీరసపడి వేలాడుతున్న ఆనందుని పట్టుకొచ్చి ఆమె ముందు పడేస్తాయి శక్తులు. పశ్చాత్తాపపడి క్షమాపణకోరుకుంటుంది. తనకికూడా తథాగతుని చేరే మార్గం ఇవ్వమని ప్రాధేయపడుతుంది. ఆనందుడు క్షమించడమే కాదు, ఇతర బౌద్ధభిక్షువుల (గోపాల్, సుమిత్,ప్రహ్లాద్,మధుసూదన్, శ్రీనివాసన్) సమక్షంలో ఆమెను శిష్యురాలిగా స్వీకరిస్తాడు.

సుఖాంతమైన ఈ నృత్యరూపకం కరుణ, రౌద్ర, శోక రసాలు ప్రధానంగా మధురమైన సంగీతంకూడిన చక్కని సన్నివేశాలతో నిండి ఉంది. తన అస్పృశ్యతని నిరాకరిస్తూ భగవంతునే తూలనాడుతూ రౌద్రరసాన్ని విరజిమ్ముతూ నాట్యమాడిన సన్నివేశంలోనూ, ఆనందుని మానవత్వ సమతాబోధ గ్రహించి పరమానంద పరవశరాలై రంగస్థలమంతా కన్నుల పండువుగా నాట్యమాడిన సమయంలోనూ, ఆనందుని బాధలు చూచి కరుణరసమొలకించి కనికరించుమని మాయశక్తులను ప్రాధేయపడు తరుణంలోనూ శశికళ చూపిన నృత్య,నాట్య, అభినయ కళావిశేషము పదిసార్లు చెప్పుకోవలసినది, మరీ మరీ స్మరించుకో తగ్గది.

తల్లి మాయ తన శక్తులను ఆహ్వానించి ఆనందుని తెప్పించటానికి పురమాయించిన దృశ్యముకూడా చాల బాగుంది.

ఈ ప్రదర్శనానికి ప్రయత్నాలు షుమారు ఆరునెలలనుంచి జరుగుతున్నాయి. మద్రాసు కూచిపూడి అర్ట్ ఎకాడమీ వారు కాష్ట్యూములు తయరుచేయించి పంపించారు. వెంపటి చిన్నసత్యంగారి అధ్వర్యంలో కావలసిన మ్యూజిక్ అంతా మద్రాస్ జయస్టూడియోలో రికార్డింగ్ జరిగింది.

మొత్తము ప్రదర్శనమంతా అన్ని హంగులు ఉన్న క్లేటను పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ థియేటరులో వెయ్యిమందికి పైగా ప్రేక్షకుల సమక్షంలో చాలా బాగాజరిగింది. రంగస్థల అలంకరణ, రంగస్థలపర్యవేక్షణలు శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావుగారిది. ఇండియా-అమెరికన్ కల్చెరల్ ఆసోసియేషన్ వారి స్కాలర్‌షిప్ ఫండ్ కోసం జరిపిన ఈ కార్యక్రమానికి శి పూడిపెద్ది రవీంద్రనాథశర్మ గారు నిర్వాహకులు. శ్రీమతి శశికళ దర్శకత్వం, నృత్యకల్పన, పర్యవేక్షణలతో ప్రదర్శించబడిన ఈ చండాలిక అట్లాంటా రసజ్ఞుల హృదయాలలో చిరస్మరణీయమై శాశ్వతమైన చోటు చేసుకుంది --**పి.వి.జి.**

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

## 'Non-Resident (Non-Repartriable)' (NRNR) Deposit Scheme.

Our interest rates on NRNR Fixed deposits (w.e.f 4th February, 1993)

| | | |
|---|---|---|
| 6 Months to less than 1 year | - | 17% p.a. |
| 1 Year and above but upto maximum of 3 years | - | 18% p.a. |

* Deposits maintained in Indian Rupees.
* Deposits accepted at any of our branches in India.
* Interest paid monthly (discounted), quarterly or reinvested for better yield on quarterly basis.
* Contracted rate of interest continues even after depositor becomes resident, till maturity of the deposit.
* Exemption from Gift Tax for one time gifting to NRIs.
* Can also be gifted to close relatives or any charitable trust in India.
* Free from Indian Income Tax.

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS:
PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

---

INVESTMENT SERVICES

# DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities



**JULURU P. RAO and VIDYA RAO**

*are proud to announce the*

## *Bharatanatya Arangetram*

*of their daughters*

**Jyoti and Jayanti Juluru Rao**
(disciples of Selvi Chandranathan)

*on Saturday, June 11, 1994*
*5.30 p.m. to 8.30 p.m.*
*at the Auditorium of*
*Piscataway High School*
*100 Behmer Road*
*Piscataway, NJ 08854*

Artists

| | |
|---|---|
| Guru Rama Rao | Nattuvangam & Vocal |
| Prabha Raghunath | Vocal |
| K. Gopinath | Mridangam |
| A.V. Unnikrishnan | Flute |
| Durga Krishnan | Veena |

---

## ఉగాది

కొత్తగ పుట్టిన మామిడిపిందె
గుబురుటాకులనుండి రమ్మని సైగచేసె
ఆకులు రాలి విరబూసిన
వేపచెట్టు పూల తివాచీపరచె
మంగళకరమగు కొత్తరాగాలను
కోకిలలు గానంచేసె
నీకు స్వాగతగీతిక పాడు వేళ
కదలి రామ్మా! శ్రీ భావనామ ఉగాది
చేదుబ్రతుకులు అలవాటుపడిన
జనులు తీపి పులుపు మేళవించి
ఉగాది పచ్చడి నారగించే
విధిరాతలను గూర్చి చెప్పె పంతులుగారు
భక్తి పరవశాన గుడిముందు
చెక్కభజనలు ఏర్పాటుచేయు
పల్లె జీవితపు పండుగ ఆనందం
ఘల్లుఘల్లుమని చేయు మువ్వల
రవళి నీ రాకకు తెలుపు సాంకేతికం

—దూపాటి శేషుకుమారాచార్యులు
*Burgumpadu, AP*

## విరివాన సేవింతువే!

ఓ పూలగాలీ! మేఘాల తేలీ
ఎంతెంత దూరాలు? ఏ వింతతీరాలు?
ఎవరు పిలిచారమ్మ ఎవరు పిలిచారే!
ఎవరెవరు నీ దారి ఎదురు నిలిచారే!

తొలిపొద్దులో లేచి తెలిమంచుపై వీచి
సెలయేటి తరగలో జలకాలు సాగించి
కొమ్మా రెమ్మా కదిపి కోటిపూవుల రాల్చి
చరణాలు పూజింతువే స్వామి విరివాన సేవింతువే!

ఆకురేకుల దాటి అలరు తీగల మీటి
పూలకౌగిలి సోలు కలల తుమ్మెద రేపి
కొమ్మకొమ్మా ఊపి కోయిలమ్మల లేపి
గీతాలు వినిపింతువే తరితీపిరాగాలు పలికింతువే.

తోటలో పాటలో సెలయేటి నీటిలో
నేలపై రాలపై పున్నాగపూలపై
ఏ దిశాంతాలకై ఎగసిపోయేవమ్మ?
ఏ వనాంతాలలో విడిది చేసేవమ్మ?

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*



# సమన్వయం

విజయశ్రీ

| |
|---|
| వలస వచ్చిన స్వర్ణభూమిలో<br>కలసి మెలసిన మనసులతో<br>అలసి అలరిన తేనెబిందువు<br>స్వాతి ముత్యపు భావిపగడము |

తనకు జ్ఞాపకం ఉన్నంతవరకూ చిన్నప్పటినుంచి తనకున్న కోరిక ఒకటే. అన్నయ్యలిద్దరిలాగా తనుకూడా అమెరికా వెళ్లి పెద్ద చదువులు చదువుకుని ప్రపంచంలో పేరుగన్న వ్యక్తిగా పెరిగి దేశదేశాలు తిరిగి చూసి సుఖంగా స్వేచ్ఛగా ఏనిబంధనలు, నిష్ఠలు అడ్డులేని జీవితం గడపాలని. సంఘంలో పాతకాలపు మూర్ఖత్వాలు, సంకుచితస్వభావాలు, అజ్ఞానపు అగాధాలు ఎంతమంది జీవితాలకి స్వాతంత్రం నిషేధించాయో తనకు తెలియని విషయం కాదు. తనవాళ్ల కుటుంబాలలోనే ఉన్నాయి ఉదాహరణలు. అవి తలుచుకుంటే ఒళ్లు జలదరిస్తుంది గగుర్పాటుతో.

బాబయ్యకూతురు సురేఖ కన్న కలలన్నీ ఏమయిపోయాయి. కట్నం అడగటంలేదుకదా అని చివరికి ఒక మామూలు వ్యక్తికి (అందగాడయినా కాదు) మంచి సాంప్రదాయంగల వంశంలో వాడు, మళ్లీ ఇలాంటి సంబంధం మనకి వెతుక్కుంటూ వస్తుందా అంటూ మురిసి పోతూ యిచ్చి పెళ్లి చేశారు. ''నా జీవితం లాగా నీదీ బంధిఖానాలో ఇరుక్కుపోనిచ్చుకోకు అంజనీ'' అంటూ సంభాషణ ముగించేది ఎప్పుడు ఫోన్ చేసినా. తను నేర్చుకున్న కూచిపూడి నృత్యం, ఊహించుకున్న స్వేచ్ఛావిహారాలు కరుడు కట్టిన పాతకోరికలుగా శాశ్వతంగా మారిపోయాయి సురేఖ మనస్సులో.

అన్నయ్యలిద్దరూ పెళ్లిచేసుకోకపూర్వమే పై చదువులకోసం అమెరికా వచ్చారు. ఒకతను ఇంజనీరు, మరొకడు మెటలర్జిష్టు. ఉద్యోగాలు సంపాదించుకుని ఒకరు కాలిఫోర్నియాలోనూ, మరొకడు మిన్నొసొటాలోనూ సెటిలయ్యారు. వాళ్లిద్దరూ ఇండియావచ్చి పెళ్లిచేసుకుని వెళ్లారు. వదిన లిద్దరూ ''ఎలాగోలాగ నిన్ను అమెరికా తీసుకు పోతాంలేవోయ్. బలరామ కృష్ణులువంటి అన్నలిద్దరుండగా నీకు తక్కువేమిటమ్మా'' అన్నారు అమెరికా వెళ్లిపోతూ.

అన్నయ్యల్లాగా తనుకూడా పైచదువులుకి అమెరికా వెడతానంటే అమ్మానాన్న ఒప్పుకోలేదు. ''నీకు ముందు పెళ్లిచేసి ఒక బుద్ధిమంతుని చేతిలో నిన్నుపెట్టగలిగితే మా బాధ్యత తీరుతుంది'' అనేది అమ్మ. తను ఎమ్.యస్.సి ఫిజిక్సు పూర్తిచేసింది. కంప్యూటరు కోర్సులు తీసుకుంది కొన్ని. అమెరికా వెళ్లి ఫిజిక్స్‌లో పి.హెచ్.డి చేద్దామని తన కోరిక. యాస్ట్రోఫిజిక్స్‌లో చెయ్యాలని ఊహ. అమెరికానుంచి చిన్నన్నయ్య అస్తమానూ ఉత్తరాలు వ్రాస్తూ ఉండేవాడు. ''ఫిజిక్స్‌లో డిగ్రీ యూస్‌లెస్ అంజూ. ఎవడూ ఉద్యోగం ఇవ్వడునీకు. కంప్యూటర్ సైన్స్‌లో ఎమ్.ఎస్. తీసుకో. దానివల్ల చాలా ఉపయోగం ఉంటుంది. అమ్మ నాన్న నిన్ను ఇక్కడికి చదువులకోసం అని పంపించరు కదా. నీకు పెళ్లే ఈదేశానికి పాస్‌పోర్ట్.'' అంటూ.

పెద్దన్నయ్య సలహాలివ్వక పోయినా తనని అమెరికా ఎలాగోలాగ తీసుకొస్తానని ధైర్యం చెబుతూండేవాడు. అతనే చివరికి పెళ్లి సంబంధం తెచ్చింది కూడా. అతను ఒకరోజున ఏదో ఇండియన్ కమ్యూనిటీ మేగజైన్‌లో మేట్రిమోనియల్ ఎడ్స్ తిరగేస్తూంటే కనిపెట్టిన మహానుభావుడే తనకి భర్త అయ్యాడు. రామమోహన్ డాక్టరు. ఎనస్తీషియాలజీ అతని స్పెషాలిటీ. పెళ్లినాటికే ఉద్యోగం ప్రారంభించాడు మంచి పేరున్న హాస్పిటల్‌లో.

పెళ్లి అయిన రెండువారాల్లోనే తను అమెరికా వచ్చేసింది. అంత త్వరగా వీసా వచ్చింది అదృష్టవంతురాలవి అన్నారు అందరూ. ప్రసాద్ భార్యకి వీసా రావటానికి రెండు సంవత్సరాలు పయగా పట్టిందిట. తను అమెరికావచ్చేసరికి రామమోహన్ ఒక ఒన్-బెడ్ రూమ్ ఎపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు, అద్దెకి తీసుకున్న ఫర్నిచర్‌తోటి.

వలస వచ్చిన దేశంలో అలసి వలచి కృషిచేసేవాళ్లకే ఫలితం అన్నమాటకి వీరిద్దరి జీవితం ప్రత్యక్షప్రమాణం అనడంలో అతిశయోక్తి లేదు. రామమోహన్ తనప్రొఫెషన్‌లో సక్సెస్‌ఫుల్ అయి పైకి వచ్చాడు. అంజని తనజీవితంలో ప్రవేశించిన మూడు సంవత్సరాలకే పెద్దభవంతిలాంటి యిల్లు కట్టించాడు. అంజని రాగానే యూనివర్సిటీలో జేరింది గ్రాడ్యుయేట్ స్టడీస్‌కి. ఒక సంవత్సరం తిరగగానే ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఛైర్‌మన్ పిలిచి ఫెలోషిప్ ఆఫర్ చేశాడు. తను కావాలనుకున్న యస్ట్రోఫిజిక్స్ బ్రాంచ్‌లోనే పి.హెచ్.డి. కి ఎన్‌రోలయింది. మొదటిసారే కాంప్రహెన్సివ్‌లు పాసయిపోయింది. అదే టైముకి ఆ డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా జాయినయిన ప్రొఫెసర్ రాబర్ట్‌సన్ గ్రూప్‌లో ఎక్స్పెరిమెంటల్ యాస్ట్రోఫిజిక్స్ ఏరియాలో రిసెర్చి ప్రారంభించింది.

అంజని చదువులు సవ్యంగా, నిరాటంకంగా సాగుతూన్నందుకు రామమోహన్ చాలా సంతృప్తి పడ్డాడు. వీళ్లయింట్లోనూ, వాళ్లింట్లోనూ పార్టీలకి వెళ్లినప్పుడు చాలా గొప్పగా తన అంజని చదువులు గురించి, ఆమె చెయ్యబోయే పరిశోధనలగురించి మాట్లాడుతూండేవాడు. ''అంజూ పరిశోధనలు బ్లాక్‌హోల్స్ గురించి. అవి ఈ యూనివర్స్‌లో ఎక్కడున్నాయో కని పెట్టడానికి సర్వప్రయత్నాలు చేస్తున్నారు ప్రపంచంలోని శాస్త్రజ్ఞులందరూ. బ్లాక్‌హోల్ అంటే తెలుసా మీకు. అందులో పడినదేదీ మళ్లీ బయటికి రాదు. అందులో ఉన్నది అందులోనే శాశ్వతంగా ఉండిపోతుంది. మామూలు వస్తువులే కాదు, కాంతికిరణాలకి కూడా అదే అవస్థ. అది మనకి కనిపించని వస్తువన్నమాట. విశ్వాంతరాళంలో ఒక అంతులేని అగాధం అన్నమాట.''

ఈ మాటలు వింటున్న మూర్తి అడిగాడు, ''కనిపించని వస్తువుని కనిపెట్టగలిగే పరిశోధనలు ఏం చేస్తోందండి మీ ఆవిడ?'', ఒక పార్టీలో.

''ఆవిషయం ఆవిడనే అడిగి తెలుసుకోవాలి, నాకేమీ తెలియదు, కనిపెడితే ఒక చిన్న నోబెల్ ప్రయిజ్‌లాంటిది రావచ్చునని మాత్రం నాకు తెలుసు.''

రాబర్ట్‌సన్ చేసే పరిశోధనలు యూనివర్సిటీ కేంపస్ లేబరేటరీలలో చేసేవి కావు. ఖగోళ పరిశోధనలు కదా, మంచి అనువైనవి, ఆత్యాధునికమైనవి అయిన టెలిస్కోప్‌లతో చేయ్యాలి. అవి ఉన్నఊరికి తరుచు వెళ్లి రావాలి. అతని స్టూడెంట్స్ అతనితో వెళ్లాలి. ఒకో సారి వారంపదిరోజులు అబ్జర్వేటరీలో ఉండవలసి వచ్చేది.

ఈ ట్రిప్‌లు మొదట్లో తనకంతగా అభ్యంతరం అనిపించలేదు. కాని రాను రాను రామమోహన్ కి మనస్సులో అనేక రకాల ఆలోచనలకి దారి తీయటం మొదలు పెట్టాయి. అనుకోకుండా అంజనే దానికి కారణం అయింది. వారంరోజులపాటు అబ్జర్వేటరీట్రిప్ వేసి తిరిగి వచ్చినప్పుడల్లా తన అనుభవాలన్నీ పూసగుచ్చినట్లు చెప్పేది రామమోహన్‌కి. అతనూ శ్రద్ధగా

వినేవాడు. తను చేసిన పరిశోధనల వివరాలన్నీ అతనికి చెప్పలేక పోయినా, అక్కడ తన దిన చర్య అంతా ఏంతో ఎక్సయిటింగ్‌గా వర్ణిస్తూ చెబుతూంటే తనకి కూడా వెళ్లి ఆ ఎస్ట్రానమర్ల జీవితం పంచుకోవాలని అనిపించేది. ఒకసారి తనకోరికని అంజనికి చెప్పాడు కూడాను. కాని అంజని ఆ విషయంలో అంత ఎంకరేజింగ్‌గా మాట్లాడలేదు.

తనకి రాత్రుల్లు టెలిస్కోప్ ఆపరేటింగ్ రూమ్‌లో కూర్చుని కంప్యూటర్స్‌తో కుస్తీపడుతూంటే ఆకలి వేసి అవకాయన్నం తినాలనిపించేదిట. అ మాట చెప్పగానే రామమోహన్‌కి ఎక్కడలేని ఆనందం సంతృప్తి కలిగింది. తెనుగుతనం తనకి అమూల్యమైన ఆస్తి. దాన్ని సర్వవిధాలా కాపాడుకుంటూ ఉంటాడు. అంజని తన జీవితంలోకి ఆనందమేకాదు, ఆంధ్రత్వపు సొగసులన్ని తీసుకొచ్చింది. తన అమెరికా వలస తన సంస్కృతిని మరిపిస్తుందేమోనన్న భయం ఒకప్పుడు వెంటాడేది. అమెరికా ఆంధ్ర సంస్కృతులు రెండూ సమ్మిళతం చేసి బతుకుదాం అంది ఒకరోజున ఆవేశంతో అంజని వాళ్లిల్లు కట్టుకుంటున్న రోజుల్లో.

రామమోహన్, అంజని వాళ్ల యిల్లు ( భవనం అంటే బాగుంటుంది) చాలా ముచ్చటగా అన్నిసౌకర్యాలతోటి, హంగుల తోటి బాగుంటుంది. అంజని సలహాలు ఎన్నో పాటించి కంట్రాక్టర్లతో విసుగులేకుండా నెగోషియేట్ చేసి వాళ్లిద్దరికి నచ్చేటట్లు కట్టించాడు. ఊళ్లో డబ్బున్న ఇండియను మిలియనీర్లు ఉన్నారు; వాళ్లూ కట్టించుకున్నారు. మాకిన్ని బేడ్‌రూములున్నాయి, అన్ని బాత్‌రుములున్నాయి, మా ఎంట్రన్స్‌ఫోయర్‌లో ఇటాలియన్ మార్బుల్స్ ఉన్నాయి అని చెప్పుకోడానికి తప్ప సౌందర్య సౌష్టవ ప్రత్యేకతలేమీ కనిపించవు. రిసేల్ వాల్యూ తప్ప మరేమి లేదు. పైగా కొంతమంది ఆ గుప్తాగారి ఇంట్లో పధ్నాలుగు బాత్‌రూములున్నాయట అని టముకు వేసే భట్రాజులు కూడా ఉన్నారు.

అంజని తన బేసిమేంట్ ఒక కళాకోవిలగా కట్టింపించింది. సపోర్టింగ్ పిల్లర్స్ మధ్య మధ్య లేకుండా ఒక పెద్దహాలు లాగా, బిల్డర్ కొంచం డబ్బు ఎక్కువ చార్జిచేసినా కాదనకుండా, ఫినిష్ చేయించాడు రామమోహన్. ఉదయాన్ని సూర్యకిరణాలు అరుణారుణకాంతులతో పెద్ద అద్దాల కిటికీలు దాటుకుని అవతలవేపు గోడపై పూసిన బంగారు రంగుల ఛాయలో వెలుగుతూ ప్రత్యక్షమయ్యేటట్లు ఈ చివరనుంచి ఆ చివరదాకా, మహాబలిపురంలోని గంగావతరణ శిల్పం గుర్తుకు వచ్చే టట్లు, నటరాజు ఆనంద తాండవశిల్పం చెక్కించారు. మధ్యలో శివుడు నాట్యంచేస్తూంటే ఇటుపక్క వినాయకుడు, అటుపక్క కుమారుడు వంతగా అడుగులు తొక్కుతూంటే, పార్వతి చూసి ఆనందిస్తోంది. విష్ణుమూర్తితోసహా బ్రహ్మాది దేవతలు సభనలకరించటమేకాదు ఆతాండవంలో స్వయంగా పాల్గొంటున్నారు. ఆశిల్పం నిర్మించటానికి అదృష్టవశాత్తు శిల్పులు అమెరికాలోనే దొరికారు. వాళ్ల ఊళ్లోనే వెంకటేశ్వరుని దేవాలయం కట్టడానికి వచ్చిన శిల్పులని తమ ఇంట్లో కొన్నాళ్లుంచుకొని ఈ పని చేయించుకున్నారు. పొద్దున్నేలేచి ఆశిల్పంముందు పార్వతి వలె కూర్చుని తనఖగోళశాస్త్రవిశేషాలని స్మరించుకుంటూన్న అంజనిని చూసి మురిసిపోతూంటాడు రామమోహన్. తన ముందున్న విశ్వసౌందర్యప్రణాళిక తను పరిశోధించే విశ్వరహస్యాలలో అంతర్గతమై ఇమిడి ఉండాలి అని విశ్వసిస్తుంది అంజని. ఆ విశ్వాసమే అంజనికి జీవితంలో చీకట్లలో దారిచూపే మెరుపుతీగ.

అంజనీ, రామమోహన్‌ల జీవితాలలో అనుకోకుండా చీకటిఛాయలు ప్రవేశించాయి. అబ్జర్వేటరీ ట్రిప్‌నుంచి తిరిగి వచ్చినప్పుడల్లా ఈ చీకట్లు మరికొంత దట్టమవుతూండటం ప్రారంభమయింది. రామమోహన్‌కి అంజని కబుర్లు వినబుద్ధవటంలేదు. ఒకటి రెండుసార్లు ముభావంగా విని విననట్లు నటించాడు.తర్వాత అంజనే ధైర్యంగా అడిగింది, ''ఏం నా రిసెర్చి కబుర్లు నీకు బోరుకొడుతున్నాయా, రాము'', అని.

సమధానం ఎలా చెప్పలో తెలియక నిశ్శబ్దంతో ఎదురు ప్రశ్నవేశాడు, రామమోహన్. మౌంట్‌హాప్కిన్స్ మీద ఉన్న మల్టిపుల్ మిర్రర్ టెలిస్కోప్‌గురించి, నక్షత్రమండలాలలో నక్కినక్కిఉన్న బ్లాక్‌హోల్స్ గురించి, విశ్వవ్యాప్తమైన కాస్మిక్‌బేగ్రౌండ్ రేడియేషన్ గురించి మాట్లాడుతున్నంతసేపూ తన అంజూ మాటలు మధురసంగీత ధ్వనులుగా తన చెవులకి చేరేవి. కానీ పదే పదే రాబర్ట్‌సన్ గురించి, అతని ఇంటెలిజెన్స్, అతని పట్టుదల, అతని చాకచక్యము, అతని శాంతస్వభావము -- ఇంకా ఇంకా అతని గురించి -- ఏవేవో గుక్క తిప్పుకోకుండా చెబుతూంటే రామమోహన్ హృదయంలో ఈర్ష్య రేఖలు వక్రగతుల్లో వలలు పన్నడం ప్రారంభమయింది. తనకెన్నడూ అనుభూతిలేని ఈ కొత్త కొత్త అశాంతికరమైన భావాలు తన మనస్సుని కలవరపెట్టడం మొదలయింది. దానికితోడు మరొకవార్త పట్టుకొచ్చింది క్రిందటి ట్రిప్పు నుంచి వచ్చాక. హవాయిలో మౌంట్ కేయా సమిట్ మీదనున్న టెన్ మీటర్ కెక్ టెలిస్కోప్‌తో పని చెయ్యటానికి రాబర్ట్‌సన్‌కి స్పెషల్‌గ్రాంట్ వచ్చిందట. తన గ్రూప్‌లోజేరి అక్కడ పనిచెయ్యటానికి రమ్మనమని అంజనిని అడిగాడట. అంజని, ''ఏమంటావు? '' అని అడిగింది రామమోహన్‌ని. ''నీ యిష్టం'' అని ముక్తసరిగా సమాధానం చెప్పి ఊరుకున్నాడు.

''ఇటువంటి అవకాశం రావటం అందరికీ రాదు. చాలా కొత్తవిషయాలు కనిపెట్టటానికి అవకాశం వచ్చే చోటు'' అంది నెమ్మదిగా. రామమోహన్‌లో ఈ మధ్యన వచ్చిన మార్పులు గమనించకపోలేదు. వాటి కారణం ఊహించలేకపోయింది అంజని. నిజంచెప్పాలంటే అంజని మార్పులకి అంత ప్రాధాన్యత యివ్వలేదనాలి. కాని ఈ సమస్య వాటికి ప్రాధాన్యతనివ్వటమే కాదు, వాటిని అర్థం చేసుకోవలసిన పరిస్థితి కలిగించింది.

* * * * *

అమెరికన్ యస్ట్రనామికల్ సొసైటీ మీటింగ్‌లో ఇన్‌వైటెడ్ స్పీకర్లలో ఒకరుగా డాక్టర్ పి.అంజనీ రావు వేదికపై మరిద్దరుతో కలసి కూర్చుని ఉంది. తన పక్క కుర్చీలోనే ప్రొఫెసర్ రాబర్ట్‌సన్ కూర్చున్నాడు. సభాధ్యక్షుడు అప్పుడే అంజని గురించి సైటేషన్ చదివి నెమ్మదిగా ఆమెకూర్చున్న చోటుకి వచ్చి, '' ఐ యమ్ ఆనర్డ్ టు ప్రెజంట్ యూ విత్ దిస్ హైఎస్ట్ యవార్డ్ అవర్ సొసైటీ కెన్ కన్ఫర్ ఆపాన్ ఏన్ యంగ్ యస్ట్రానమర్'' అంటూ ఆమె మెడలో వేశాడు ఒక రిబ్బన్‌కి కట్టిన గోల్డ్‌మెడల్. మీటింగ్‌లో ఉన్న అందరూ నిలబడి చప్పట్లు కొట్టారు. ముందు వరుస కుర్చీలలో వేదిక దగ్గరలోనే కూర్చున్న రామమోహన్‌కూడా నిలబడి చప్పట్లు కొట్టాడు. మధ్యలో ఆపి తన పక్కకుర్చీలో కూర్చో పెట్టిన రెండేళ్ల స్వాతిని ఎత్తుకుని ఆ చిన్నపిల్ల చేతులతోకూడా చప్పట్లు కొట్టించాడు. అమ్మ కేసి చూస్తూ ఆనందంతో చప్పట్లుకొట్టింది. స్టేజిమిద నిలబడ్డ అంజనికి ఎవరి చప్పట్లూ వినిపించలేదు రామమోహన్ చేతిలో నిలబడ్డ స్వాతి చప్పట్లు తప్ప.

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

140-14 Laburnum Avenue
Flushing, NY 11355

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# మెఱుపులు: ఒక ఇటీవలి అనుభవం

వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఇండియాకు వెళ్లిన ప్రతి యన్.ఆర్.ఐ.ని కదిలిస్తే చాలు, తమతమ అనుభవాలు ఝుళిపిస్తారు. 'విన్నపాలు వినవలె వింతవింతలు' అన్నట్లు. (కావాలంటే రఘునాథ్‌గారిని, సత్యగారి కుమారుడు శశిధర్‌ను అడగండి.) ఇది ఔకవిధంగా సహజం. చాల ఏళ్లతర్వాత, లేదా వేఱు నాగరికతలో దైనందిన క్రమానికి అలవాటుపడి ఉండటం చేత, ఇండియాలో తమ కొద్ది సెలవుదినాలలో కలిగే వివిధ అనుభవాలు వివిధభావాలను రేకెత్తిస్తాయి.

నాకు ఇటీవల హైదరాబాదులో కలిగిన అనుభవమొకటి వివరిస్తాను. ఒక 5 నక్షత్రాల హోటలులో లంచికి నన్ను కొందరు ప్రభుత్వోద్యోగులు ఆహ్వానించారు 12.45 కు. నేను అంతకు ముందే వెళ్లి లౌంజిలో కూర్చున్నాను. ఒకటి, ఒకటింబావు అయినా నన్ను పిలిచిన వారెవరు రాలేదు. ఏదైనా పొరపాటు విన్నానా, టైం స్థలం గురించి అనుకొని ప్రక్కనే ఉన్న హోటలు రిసెప్షన్ డస్కు దగ్గరకు పోయి, 'ఏమండి, ఫలానావారు (ఉన్నతోద్యోగి) లంచికి నన్ను రమ్మన్నారు. ఇక్కడ అలాంటి లంచి బుకింగు ఉన్నదా, కొంచెం కనుక్కొనగలరా' అన్నాను. అక్కడివారిలో ఒకడు 'ఆ, ఏమీలేదండీ' అన్నాడు వెంటనే. ఇంకొకడు 'మాకు తెలియదండీ' అన్నాడు. ' రెస్టారెంటు వారిని అడిగి చూడండి' అంటే, అదేదో విడ్డూరంగా మొగంపెట్టి తల మరోప్రక్కకు తిప్పుకున్నాడింకొకడు. 'పోనీ, టెలిఫోను చేయవచ్చునా యిక్కడినుండి' అంటే 'అయిదురూపాయలు చార్జీ చేస్తాను' అన్నాడు. (పబ్లిక్ ఫోను రూపాయ). ' ఇక్కడ పబ్లిక్‌ఫోను ఉన్నదా' అంటే, 'లేదు' అని వాస్తవమైన సమాధానం ఇచ్చాడు.

సరేననుకుని పోయి తిరిగి ఒక కుర్చీలో చతికిలపడ్డాను గేటుకేసి చూస్తూ. అదృష్టవశాత్తు కొద్దిక్షణాలలో నన్ను ఆహ్వానించినవారు ప్రత్యక్షమయినారు. 'సారీ, మా మీటింగు అనుకోకుండా సాగిపోయింది. క్షమించండి' అంటూ.

బుఫే లంచి. ఉన్న వంటకాలు ఏవి ఎలా ఉన్నాయో, ఉప్పుకారాలు ఎక్కువ తక్కువలో అన్న (పైకి చెప్పని) సందేహాలతో అందరము కొద్దికొద్దిగా ప్లేట్లలో వడ్డించుకున్నాం, తరువాత కావలసినవి ఏరుకోవచ్చుననుకుంటూ. మద్రాసునుండి వచ్చిన నా స్నేహితుడొకడున్నాడు వారిలో; ఆయన అమెరికాలో చాలా ఏళ్లు ఉన్నవాడు. కారం అంతగా ఆయన తినడని నాకు తెలుసు. 'మంచి సలహా' అని నవ్వి ఆయన కూడ కొద్దికొద్దిగా వడ్డించుకున్నాడు తొలదొల్తగా.

పదినిముషాలలో ఇద్దరు ముగ్గురు ప్లేట్లు దరిదాపు ఖాళీ అయినాయి, మిగతావారు తింటూనే ఉన్నారు. వెయిటర్ ఒకడు గబగబా ఆ ఖాళీప్లేట్లను తీసివేశాడు. నాకు ఆశ్చర్యమేసింది. ఇదే బుఫే పద్ధతి అని. ఒక్కొక్కరే మిగతావారు కూడ తినటం పూర్తిచేశారు. మెల్లగా తినే అలవాటు ఉన్నవారు కూడా తిండిపోతుగా కనిపిస్తామేమోనని గబగబా మ్రింగి ప్లేట్లు ఖాళీచేశారు. ఖాళీ అయిన ప్లేట్ అల్లా తీసుకుపోతున్నాడు వెయిటర్. భోక్తలు మాత్రం ఒకరి మొగం ఒకరు చూసుకుంటూ కూర్చున్నారు.

అందరము లేచి పుడ్డింగ్ తెచ్చుకున్నాము. మళ్ళీ అదేకథ. ఖాళీ అవుతుండగానే మొదటి ఒకటి రెండు ప్లేట్లమీద వెయిటర్ దూకగానే, నేను ఊరుకోలేక, 'ఏమయ్యా, అలా తొందరగా తీసేస్తావు, అందరు పూర్తిగా తినేదాకానైనా ఆగలేవా, తింటూ ఉన్నవారికి అది యేం బాగుంటుంది?' అన్నాను ధైర్యంగా. ప్రక్కవారు 'పోనిద్దురూ, మనకెందుకు' అని నన్ను సముదాయిస్తున్నారు.

వెయిటర్‌కు కోపం వచ్చింది (విచారం, సిగ్గుకాదు). 'ఖాళీ అయిన ప్లేటు అలాగే ఉంచమంచమంటారా' అని ఒక ఛలోక్తి విసరి ఇక మా వైపు రాలేదు మేము బయటకు పోయేవరకు. ప్లేట్లు చేతిలో ఉన్నవారు కూడా బుఫే సూత్రం పరీక్షించటానికైనా తిరిగి పుడ్డింగు టేబిల్ దగ్గరకు పోలేకపోయినారు.

నాకు ఆక్సుఫర్డు టెంపుల్‌టన్ కాలేజీలోని లంచిడిన్నరుల ఉదంతం వ్యత్యాసపూర్వకంగా గుర్తుకొచ్చింది. సర్వు చేసేవారు ఒక ప్రక్కన నిలబడి, లేక ఇటూ అటూ మెల్లగా పచార్లుచేస్తూ, పరీక్షిస్తూ ఉంటారు టేబిల్ చుట్టూ ఉన్న అందరు తినటం పూర్తయిందా అని, బుఫే అయితే అందరకు తిరిగి వడ్డించుకునే సమయం ఇస్తూ. ముఖ్యపరిచారిక ఒకమూల నిలబడి చూస్తూ ఉంటుంది. అందరు తినడం పూర్తయింది అని ఆమెకు నిశ్చయంగా తోచినప్పుడు వారికి కనుసన్న చేస్తుంది. సర్వరులందరూ అప్పుడు వచ్చి ప్లేట్లు తీసివేస్తారు.

ఇదేమి బ్రహ్మవిద్యకాదు. హోటలు పనులలో తరిఫీదుపొందిన ప్రతి వారికి సులభంగా అబ్బగల మొదటి పాఠం. అలాటి కోర్సులలో పై హోటలువారి వెయిటర్లు ప్రణీతులయినారో తేదో నాకు తెలియదు. అసలిది వారి ప్రవర్తనలోని లోపమో, ఆ హోటలువారి ఆదేశమో, నాకు తెలియదు.

శ్రీ నరసింహారావు, శ్రీ మన్మోహన్‌సింగ్‌ల పుణ్యమా అని ప్రపంచీకరణ జరుగుతున్న భారతదేశపు బ్రహ్మాండయజ్ఞం విజయవంతం కావాలంటే అలాంటి ఏ కొలదిమంది వ్యక్తుల ప్రయత్నాలు చాలవు. సాధారణపౌరుడు ప్రతివాడు తన విధినిర్వహణలో సవ్యమైన ప్రవర్తన నలవరచుకోవాలి. ఈ హోటలు, అందులో మాకు తటస్థించిన సర్వర్లు ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. బహుశా మిగతావారందరు భిన్నంగా, మంచిగా ఉన్నారేమో – అలా ఆశించుదాం.



తెలుగు కళాసమితి న్యూజెర్సీ- రాజలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో 2,000/-లు ద్వితీయ బహుమతి గెలుచుకున్న కథ.

— కొణ్ణకోటి వెంకట సుబ్బారావు

# ఆమె కళ్లు కొడి గట్టిన జ్యోతుల్లా ఉన్నాయి.

ఆమె ముఖం సుగంధ పరిమళాలు వెదజల్లి మహర్షి శాపం వల్ల వాడిపోయిన పారిజాత పుష్పంలా వుంది. పవిత్రతకు రూపమిచ్చినట్టు నుదుట ఎర్రని కుంకుమ బొట్టు.

ఆమె ముఖంపై ముడతలు అలల తాకిడికి యిసుకపై పరచబడ్డ చారికల్లా ఉన్నాయి. గంటో, ఘడియో అన్నట్లు గుండె గాలి తిత్తిలా కొట్టుకుంటోంది.

మండువా యింటి వసారాలో మెత్తలపై తెల్లని గుడ్డపరచి ఆమెను పరుండబెట్టారు. బంధువులు, చుట్టాలు గ్రామ అశేష ప్రజలు శోక సంతప్తులై 'దుర్వార్త' ఎప్పుడు వినాల్సి వస్తుందోనని భీతిచెంది ఉన్నారు.

ఆమె కళ్లు ఎవరి కోసమో వెతుకు తున్నాయి. చూపుల అర్థం తెలిసిన ఒక పుణ్యస్త్రీ "ఆయన్ని యిలా రమ్మనండి" అని కాస్త బిగ్గరగా అంది.

ఘోర తపస్సు చేసి భగవానుని ప్రత్యక్షం చేసుకుని చిన్న అలక్ష్యం వల్ల ప్రసన్నం చేసుకోలేకపోయిన మహర్షిలా ఉన్నాడు ఆయన. ఒకప్పుడు మంచి మోతుబరి రైతు. డాబు, దర్పం ఉన్న మనిషి. గ్రామంలో ఏ యింట్లో ఏ శుభకార్యమన్నా 'దేహీ' అంటే 'నాస్తి' అని ఎరుగడు. ఆయన వాక్కు, దేవవాక్కు.

ఆయన వచ్చి ఆమెకు ఎదురుగా మునిగాళ్ల మీద కూర్చున్నాడు.

ఆమె వైపు నిశ్చలంగా చూస్తున్నాడు.

ఆమె పెదవులు చిరు గాలికి కదిలే చిగురు టాకుల్లా కొట్టుకున్నాయి.

"ఏ.....మం.....డీ !" హీన స్వరంతో అంది.

ఆయన కళ్లు చమర్చాయి.

"ఏమండీ! ఒక్కసారి నన్ను పేరు పెట్టి పిలవరూ!"

ఆయన కంటి వెంట రెండు కన్నీటి ముత్యాలు ఆమె నుదుటిపై రాలి కుంకుమ బొట్టును కాస్త చెరిపాయి. ఆమె పెదవులు వేగంగా కొట్టుకుంటున్నాయి.

ఆమె చుట్టూ వలయాకారంగా గుమిగూడి కూర్చున్న స్త్రీలు ఆమె వైపు ఆయన వైపు ఆశ్చర్యంగా మార్చి మార్చి చూస్తున్నారు.

"ఏమండీ! ఒక్కసారి నన్ను మనసారా పిలవండి. లేదా కోపంగా తిట్టండి. మీ మాటలు వింటూ హాయిగా మీ ఒడిలో కన్ను మూస్తాను" ఆవేశంగా మెల్లగా అంది.

ఆయన ఏమీ మాట్లాడ లేదు. గుండె గొంతుకలో కొట్టాడుతోంది.

ఆమె మళ్లీ "ఏమండీ!" అని ప్రాధేయ పూర్వకంగా అంది.

"ఆయన మాట పడిపోయి యిన్ని సంవత్సరాలు అయితే యిప్పుడు మాట్లాడ మంటే ఎలా తల్లీ?" పుణ్యస్త్రీ అంది.



"ఏమండీ! వాళ్లు అంటున్నది నిజమా?" అని నిలదీస్తున్నట్లున్నాయి ఆమె చూపులు.

ఆయన చూపులు గతమనే గుహలో ప్రవేశించాయి.

ఆ రోజు గదంతా సుందరంగా అలంకరించింది. సుగంధ పరిమళాలు మనసున మధురోహలు రేకెత్తిస్తున్నాయి. మల్లెల ఘుమ ఘుమలు మరులు గొల్పుతున్నాయి.

ఇదంతా యిరవై ఐదు వైవాహిక వసంతాలు పూర్తి చేసుకున్న తల్లిదండ్రులకు తనయులు చేసిన తతంగం.

"రామా! ఈ రోజు నువ్వెలా ఉన్నావో తెలుసా?" అంటూ ఆమెను తన కౌగిలి లోకి తీసుకోబోయాడు.

"యజమాని ముందు బానిసలా-కదూ!" అంది ఆమె.

ఆయన మనస్సు చివుక్కు మంది. ఒకింత లజ్జ పడి "రామా! నువ్వు నా అర్ధాంగివి. నా పంచ ప్రాణాలు నువ్వే".

ఆమె నిర్జీవంగా నవ్వింది.

"ఎంతకాలం నన్ను మభ్య పెడతారు? అర్ధాంగి అనే పదాన్ని అపవిత్రం చేశారు. ఎప్పుడూ నేను నేనుగా బ్రతక లేదు. అస్తిత్వం లేని దానిలా నీడలా జీవితం గడిపాను.

"మాతృత్వమనే బిగిపాశంలో బంధింపబడి యింతకాలం మీ దౌష్ట్యం సహించాను. ఇప్పుడు పిల్లలు పెద్దవాళ్లయ్యారు. ఎవరి కాపురాలు వాళ్లు చేసుకుంటున్నారు. తల్లిప్రేమ, పెంపకం వారికి అవసరం లేదు. పేగు తెంపుకుని పుట్టిన బిడ్డలే దూరమవగా లేనిది, బ్రతుకు బాటసారి దూరమయితే తట్టుకోలేనా?

ముందే ఈ మాట చెప్పచ్చు కదాని మీరు అనవచ్చు. మిమ్మల్ని ఎదిరిస్తే ఫలితమేమిటో నాకు తెలుసు. మీరు ఇల్లు పట్టించుకోక యిష్టారాజ్యంగా సంచరించేవారు. పిల్లలు వీధిన పడేవారు. దుర్మార్గుడో, సన్మార్గుడో 'తండ్రి' అనే వాడు బిడ్డలకు చాలా అవసరం. కుటుంబానికి ఒక పోలీసు యూనిఫాం లాంటివాడు. తల్లే సర్వస్వమైనా తండ్రి అజమాయిషీ పెట్టని కోటలా సంరక్షిస్తుంది. నా బిడ్డలకు 'తండ్రి' అనే పదం లోటు రాకూడదని ఇంత కాలం మీరు ఏమన్నా కిమ్మన లేదు. ఈ యింట్లో అంతా మీ పెత్తనమే చెల్లింది. నేను కట్టుకునే చీర దగ్గర్నుంచి వండే వంట వరకు అంతా మీ యిష్టాను సారమే జరిగింది. పిల్లలు చదువు కానీ, పెళ్లిళ్ల విషయంలో కానీ నన్ను సంప్రదించడం నామోషీ అనుకునేవారు. తెలివున్నది మీ ఒక్కరి సొత్తే అన్నట్లు విర్రవీగారు. నేనూ, పిల్లలు అనేకసార్లు మీ అహంకారానికి బలిపశువుల మయ్యాము. ఇక ముందు అలా సాగదు. మీ అహంకారం మీకు గొప్ప, నా ఆడతనం నాకు గొప్ప. ఇక మంచి మనం భార్యాభర్తలంగా కాక స్త్రీ పురుషుల్లా వేర్వేరుగా బ్రతుకుదాం."

ఆయన అవాక్కయ్యాడు. తను అహంకారని తెలుసు

ఇంత కాలానికి ఈ ఎదురు

దెబ్బ తగిలింది. అదీనూ అర్ధాంగి చేతుల్లో.

ఆయనకు ఏమి సమాధానం చెప్పాలో తెలియలేదు. క్షణాలు గడిచాయి. నిముషాలు, గంటలు దొర్లిపోయాయి. పందిరి మంచానికి కట్టిన మల్లెలు వాడిపోయాయి. అగరు వత్తులు నుసి అయ్యాయి. ఆయన నోటి వెంట ఒక్క పలుకు లేదు.

ఆమె కంగారు పడింది. భర్త తనని దూషిస్తాడని, కోపం పట్టలేక చెయ్యిచేసుకుంటాడని అనుకుంది. కానీ అందుకు విరుద్ధంగా ఆయన ఉలుకూ పలుకూ లేకుండా అలా ఉండిపోయాడు.

ఎంతటి వంచన. మనసులో విషం దాచుకుని యింతకాలం కల్లల కాపురం చేసింది. నా అహంకారం భరిస్తోందంటే భూదేవి అంతటి సహనశీలి అనుకున్నాను. కానీ పయో ముఖ విష కుంభం అని తెలుసుకోలేక పోయాను. ఇలాంటి స్త్రీతో కాపురం చేయటం కంటే శరీరం త్యజించటం మేలు అనుకున్నాను.

ప్రాణత్యాగం వల్ల ఆమె వియోగదుఃఖమే అనుభవిస్తుంది. కానీ అంతకంటే శిక్ష విధించాలి. ఏం చెయ్యాలి? ఆలోచనలతో గంటలు దొర్లిపోయాయి. శిక్షవిధించేంత తప్పు ఆమెలో ఏమీ కనపడలేదు.

ఆలోచనలతో ఆయన గుండె ఘనీభవించింది. గొంతు పూడుకు పోయింది. తదాదిగా ఆయన

ఆమెతోనే కాదు, ఈ లోకంతో పన్నెత్తి మాట్లాడి ఎరుగడు. అందరూ ఆయనకు మాట పడిపోయిందనుకున్నారు.

భర్త ఎన్నాళ్లకీ మాట్లాడక పోయేసరికి ఆ యిల్లాలు బెంబేలెత్తింది. "ఏమండీ! ఏదో తెలియని కోపంతో మిమ్మల్ని అనరాని మాటలు అన్నాను. మీరు వాటిని పట్టించుకోవద్దు. నన్ను క్షమించండి. మీరు మామూలుగా ఉండండి. తిట్టండి, కొట్టండి నేను అడ్డు చెప్పను", అంటూ ప్రాధేయ పడింది. అలా యిన్ని సంవత్సరాలుగా ప్రాధేయపడుతూనే ఉంది. కానీ ఆ యన అప్పటికీ ఎప్పటికీ మాట్లాడ లేదు.

"ఏమండీ! క్షమించానని ఒక్కమాట అనండి. శాంతిగా కళ్లుమూస్తాను" అని మళ్లీ యిపుడు అంటోంది.

ఘనీభవించిన ఆయన గుండెలో చిన్న కదలిక. ఇన్ని సంవత్సరాలు తనతో కలిసి కాపురం చేసిన సహధర్మచారిణి చివరి కోరిక

భార్యను, పిల్లల్ని తను ఎంతగా బాధ పెట్టాడు? తన అహంకారం భరించ లేక చివరకు మనస్సులో బాధ వెళ్లగక్కితే తను మరింత కఠినాత్ముడై ఆమెతో మాట్లాడ కుండా మౌనవ్రతం పట్టాడు. ఆ రకంగానూ ఆమె పై కక్ష సాధించాడు. తను మనిషి కాదు. మూర్తీభవించిన అహంకారం. పాషాణ హృదయుడు. అని ఆత్మ విమర్శ చేసుకుంటున్నాడు.

అహంకారపు తెరలు తొలగిపోయాయి. గర్వం మంచులా కరిగిపోయింది. ప్రేమ వెల్లువలా ఉప్పొంగింది.

'రామా!" అంటూ ఆమె శరీరంపై వాలిపోయాడు.

అందరూ నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోయారు.

ఆమె ఆనందంగా కన్ను మూసింది.

'పుణ్యాత్ముడు. రామా అంటూ కన్నుమూశాడు' అని జనంలో ఎవరో చేతులు తిప్పుతూ అన్నారు. ●



## విహంగం

హృదయమా! ఊహల సం
దోహమ్ముల విహంగమమ
''తత్'' ''త్వమ్'' అనునది ని''సత్త''ని
ఒకటైతే, కోలాహలిత
ఊహలలో ఝుళంఝుళల
నెదుర్కొంటు రాల్పులేక
కలత లేక సొలసిపోక
శాశ్వత నిశ్వాసమ్ముల
ఎగిరి పోవె విహగమవై
నీ వెరిగిన పరాసవిత
నీరవమై నీరసిస్తే
భీరుభావ మది వలదని
ప్రతిఘటనోద్ఘాటిస్తూ
నీరెండను స్ఫూర్తిథువై
స్వార్థం దైన్యం 'అతీవమైతే
మానవాళి హృదయ గతికి
సద్భావపు జతుల జాపి
సృష్టి జీవ కార్తాన్య్ర దిశి
నవద్వార పురవరాన
వెలుగన్నది సత్యమ్మని
నిత్య భవ్య నాదంతో
కదిలి పోవె స్వరగీతిగ
గతియించని ప్రాభవాల
అణగారని తరంగాల
సత్యభావ ధీరణతో
హృద్గత మానవ బాధల
గొని విశ్వదిగంతరాల
కెగిరి పోవెవిహగమవై

– శాంతి శారదాపూర్ణ



## *MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY*

Make your search for life partner easy by registering with us.

For better and wider choice register with us.

You will pay only $25 for six months list.

Information will be in our Newsletter.

If you wish to get your name registered FREE please call

***Shashi at (908) 755-5123***

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

---

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

## Livingston Pediatrics

(Limited to infants children & adolescents)

## RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**

MATRIMONIALS...MAY 1994

**F94036103** Brother invites matrimonial correspondence for 34 yr. old (widow with a 6 yr. old daughter) sister. Please call (718)792-6210.

**F94036203** Father invites correspondence from brahmin boys, Dr or Engr, subsect no bar, for a 5'4 1/2", 28 yr,s software engr in US. Pl.call (801) 484-7876.

**F94056301:** Seeking Andhra Brahmin groom for Andhra Brahmin girl 26, M.A., M. Phil. 5ft 2", beautiful, excellent gourment cook, working as a teacher in Hyderabad. Pl. contact (908) 287-3163.

**F94056401:** Looking for a suitable match for a 26 yr. 5'3½", good looking girl M.Sc.,M.Phil in comp. sci. and working as lecturer in Bombay. Pl. cl (908) 287-3163.

**F94056501:** Parents invite correspondence from Telugu Brahmin professionals for their 28 yr. MD daughter. Please reply to 4 Bailey Ave. Sayreville, NJ 08872.

**M94034203:** Father invites alliance from brahmin girls, doctors from US or India, for a 6', 32 yrs., doctor. Pl.Cl.(801) 484-7876.

**M94054301:** Andhra kapu parents invite correspondence for 25 yr. Medical graduate in India. Pl. reply to following address.

*******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. We **request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

*******************************

## సీత – విధిరాత

దాటినందుకు లక్ష్మణుని గీత
లంకపాలయ్యేను గదా సాధ్వి సీత
అయినప్పటికీ ఆమె అగ్ని పునీత
తప్పలేదుకదా ఆమెకు విధివ్రాత

– శ్రీనివాస్
*Hyderabad, AP*

## హింస

తెలియదు గుండెను చీల్చిన కత్తికి
గుండె విలువ
తెలియదు మనసును విరిచిన పల్కుకు
మనసు బరువు
తెలియదు కసాయివాడికి నోరులేని
జీవుల ప్రాణము విలువ
నారు పోసినవాడు నీరు బోయును
నీరుపోసినవాడు కోత కోయును
తెలియదు ఈ మూఢజనులకు
ప్రాణమిచ్చిన ఆ పరమేశ్వరుడు
దప్ప బరులెవ్వరు బ్రాణము
దీయరాదని

– డి. రామకృష్ణయ్య
*Hyderabad, India*



"You were right, lady. He had the car keys."


# TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU CUSTOMER ASSISTANCE PROGRAM NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**BHAVATH SAI ENTERPRISES**

**30 Marigold Lane • Marlboro • NJ 07746**
**Phone/Fax (908) 308-1709**

**For All Your Saree Needs**

Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Paturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**

110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine

Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
**Wholesale/Retail/Mail Orders Welcome**


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

__________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH __________

__________

ADDRESS: __________ No. __________ Street

__________ City __________ State/Zip Code

PHONE: __________ Home __________ Office

OCCUPATION: __________ Member's __________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:__________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

## పూజిస్తే తప్పేముంది?

ఉగ్గుపాలతో పెంచిన అమ్మని
క్రమశిక్షణ ఇచ్చిన తండ్రిని
విద్యాబుద్ధులు గురువుని
దైవంగా పూజిస్తే తప్పేముంది?

కాంతిని ప్రసాదించే సూర్యచంద్రులని
జీవనకారులు వరుణవాయువులని
ఉష్ణశక్తినిచ్చే అగ్నిజ్వాలని
దైవంగా ఆరాధిస్తే తప్పేముంది?

రవిలేని ప్రపంచం జీవనరహితం
భాస్కరుని బ్రహ్మాండ తేజస్సే గాయిత్రి
మహత్తరమైన గాయిత్రి నుచ్ఛరిస్తూ
గాయిత్రిని దేవిగా పూజిస్తే తప్పేముంది?

ఆశ్రయమిచ్చిన భూదేవిని
దోహదమిచ్చిన శ్రీదేవిని
జీవనకారియైన అనూహ్యశక్తిని
దైవంగా పూజిస్తే తప్పేముంది?

పాలునిచ్చే గంగగోవుని
పొలముదున్నే కాడి ఎద్దుని
రీతిగా సేద్యము చేసిన రైతుని
దైవంగా పూజిస్తే తప్పేముంది?

గురి కుదిర్చిన గుండ్రాయిని
నాల్గుగోడల మధ్య ప్రతిష్ఠించి
ముక్తినిచ్చే శివలింగంగా
పూజిస్తే తప్పేముంది?

రీతిలో పెట్టిన తేనెటీగ పట్టు
సక్రమంగా నేసిన సాలెగూడు
వాటి యుక్తికి వెనుకున్న శక్తియే
దైవమని పూజిస్తే తప్పేముంది?

మూగబోయిన హిమాలయములు
హిమమునే గంగాజలముగా మార్చి
జలములేనిదే జీవమెక్కడని తలచి
గంగనిచ్చిన గరుకుకొండని
పూజిస్తే తప్పేముంది?

విశ్రాంతరాళాలను పొందికలో నుంచిన శక్తి
నిర్విరామంగా గుండెనాడించే శక్తి
నిదురనించి మేలుకొలిపే శక్తి
ఆ శక్తియే దైవమని పూజిస్తే తప్పేముంది?

మనిషిరూపంలో వచ్చిన పొరుగింటి వ్యక్తి
ఆపదనుంచి రక్షించని మహామంచి వ్యక్తి
ఆ పొరుగింటి వ్యక్తియే దైవమని
భావించి పూజిస్తే తప్పేముంది?

వేషభాషలను చూసి మోసబోక
ప్రతి బొందిలో నున్న ఆత్మ ఒక్కటేనని
ఆత్మ పరమాత్మ భాగమని భావించి
ప్రతివ్యక్తిని దైవంగా పూజిస్తే తప్పేముంది?

—డా. సుదర్శన్ రాజ్
*Gwelf, ONT, Canada*

## వసంతలక్ష్మి

ఉదయకాంతుల వడిలో
వదిగిన వనకుమారి
చిరుగాలికి నాట్యమాడుతూ
రంగురంగుల పుష్పాలు
విరబూసిన లతలతో
పరిమళాలు వెదజల్లుతూ
ఊహల ఊయలలో నిదురిస్తూ
వచ్చే వసంతానికై కలలుకంటున్న
ఈ చైత్రోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

ఆశల పల్లకిలో
గగనమంత విహరించి
అలసిపోయిన రెక్కలతో
గుబురు మామిళ్ళలో వదిగి
క్రొత్తగీతాలు పాడుకుంటున్న
చిన్నికోయిలలు
ఆనందోత్సవం చేసుకుంటున్న
ఈ వసంతోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

వసంతానికై ఎదురుచూసి
గట్టుగట్టున వేపచెట్టు
పుష్పించిన పూలు
రామచిలుకల అల్లరికి
విలవిలమంటూ రాలిపోయి
నేలతల్లి వడిలో నిదురించిన
ఈ ఉగాదివేళ
వచ్చింది వసంతలక్ష్మి.

పల్లెపల్లెలో
ఆలయాల పందిట్లో
పురోహితుల పంచాంగ పఠనం
శ్రవణించిన భక్తులు
తీపి, పులుపు, చేదు రంగరించిన
ప్రసాదాన్ని స్వీకరించే
ఈ శుభోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

—నాగలక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*



### Sri B.A.V. Sandilya
(1941-1994)

Sri Sandilya, 53, associated with Annamacharya Trust of India, Sri Charana Chitralaya Productions, Ramesh Printers, Sri Annamacharya Project of North America (SAPNA), passed away on Sunday, May 8, 1994 in Hyderabad after a massive heart attack

He was the producer of wellknown movie "Ananda Bhairavi", the founder/director of Seven Stars Youth Journalists and the editor/publisher of "Vendi Tera" movie magazine.

For the Annamacharya Trust, he produced literary works like Amrutavarshini and Sri Padarchana. He also released audio cassettes "Saint Annamacharya" compositions and Amruthavarshini by Dr. M. Balamuralikrishna in collaboration with SAPNA. His last venture included tours to Germany, U.K., Canada and USA with a delegation to 1994 ATA convention in San Jose, CA.

Sandilya is survived by his wife, three sons, two brothers and many more friends around the world. TFAS associated with him in organizing Ananda Bhairavi Nite and Annamacharya Troupe in New Jersey. TFAS convey their condolences to the bereaved family and pray that his soul rest in peace.



## MOTHER

How can I ever forget you?
Fresh are your memories
Your kind thoughts and soft words
How can I ever forget you?
It just is here - with me so fresh
Your quick-witted personality to refresh
Your beautiful looks and humility
Your serviceable nature and divinity
How can I ever forget you?
It lives in me eternal-
Tears are in my eyes with your soft touch
Heart is full of joy with tender love so rich,
Honored and grateful - born to you - a pure soul
Today, each day, past and present, please allow
As long as I live I wish to live in your love
How can I ever forget you?
Mothers are sweet, soft, saintly who give
Their touch and words are so lovely as they forgive
Selfless and effortless they serve children all equally
Oh! mother, let me reach such high goals gladly.

*- T. S. Lakshmi Mohan*
*Stillwater, OK*


**JYOTHI SILKS & JEWELS**
**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.

# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS

955 Lincoln Ave
Glen Rock NJ 07452

Youth Forum K.V.Rao.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

!. After the French revolution in 1789, the French Acadamy of Sciences was allowed to create a simple logical system of measures. The committee agreed to make calculations easier and based on the number ten. The basic unit would be one ten-millionth of the length of the line running through Paris from North Pole to Equator. This measure was called a metre.
2. The 'grain' is still a part of imperial system and once represented the weight of a single wheat grain.
3. An 'are' is an area of 10 metres square. Not used nowadays.
4. The word 'mile' comes from Latin mille passuum, meaning 1000 paces. A Roman pace was the distance covered by two strides (walking).
5. A hectacre is about 2.5 acres and is about 100 times 'are'.
6. Chain is a unit used by both British and American surveyors. A chain is 22 yds long (20.12 metres) and is made up of 100 links. The 'chian' was invented by Emund Gunter in 17th century and made land calculations easy.
7. The word 'acre' came from the Roman word 'ager' (meaning field) which could be ploughed by two oxen in one day.
8. The oldest surviving measure of the yard is a silver rod made in 1445. It belongs to Merchant Taylors' company in London.
9. The Anglo-Saxons took the length of a man's girdle to be a yard (900 mm or 36")They found out later that this is not correct for obvious reasons.. Later, King Henry I in 12th Century, standardised it as the distance from his nose to the end of his thumb.
10. The inch was introduced by Romans based on the width of a man's thumb.
11. Again Romans introduced the 'foot' as a measure of 12 times the inch, as they found the inch was too small for many puposes of daily life.
12. The word 'grain' stands for the weight of a single wheat grain, but now it is standardised as 1/7000th of a pound or 450 grams.
13. Somewhere along the line, the Romans standardised their weights and brought a relationship between the grains and the pounds,as mentioned above
14. The words 'Royal measure' and 'common measure' started in Middle East. The 'Royal measure' was larger and when the king demanded taxes in kind, it had to be paid in 'Royal measure' and when a king paid out, he used the smaller 'common measure'. Our IRS is no way inferior to this in interest !
15. The English scientist, Sir Henry Cavendish, based Newton's principles, first described the power of "G' (gravity).
16. Again Sir Cavendissh was the first person to measure the mass of the earth. But not totally accurate. Now we know, the weight of earth is ...... 5876 million million million tonnes !
17. 2000 pounds make a short ton, while 2240 pounds make a long ton.
18. 0.45 kilos make one pound.
19. Believe it or not, water is heaviest at 4°C, not at 0°C (ice) !
20. This is a tricky question. Each country has its fancies and again most countries use both metric and English systems. At one time, the metric system was considered the best and 100% accurate, until some scientist prooved that the actual distance between North Pole and Equator thro' Paris was not exactly 10,000 metres, but 10,002 metres. This put some problems, but scientists solved the problem, by redefining metre, as 'distance travelled by light in a vaccum during a time interval of 1/299,792,458th of a second !Bottom line,is, each country has its fancies. India is going for metric systems, while USA, Britain have the English systems.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
**Mon. – Fri.** : 10 am - 6 pm
**Saturday** : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents